కరీంనగర్ వార్త
మంగళవారం 31, జనవరి 2023 | 16 పేజీలు

- చేతిరాతల పహాణీ నమోదుకు చేతులెత్తిన అధికారగణం
- అన్నదాతలకు లభించని ఐదేళ్ల పహాణీ రికార్డులు
- నిత్యం గందరగోళంగా మారుతున్న రెవిన్యూ శాఖ
- విధానపరమైన నిర్ణయాలు ప్రక్షాళన జరగాల్సిందే




2 లో..

# ఫలించని భూ రికార్డుల ప్రక్షాళన

కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త: రెవెన్యూ శాఖలో చేతిరాతల పహాణి నమోదులకు చాప చుట్టడడం.. భూమి కౌంటర్లు ఎత్తేయడం.. మీ సేవలో దొరకాల్సిన కంప్యూటర్ పహాణి రికార్డులు తొలగించడం, ధరణి వెబ్‌సైట్‌కు శ్రీకారం చుట్టడడంతో గ్రామాల్లో మరిన్ని సమస్యలకు తేరలేపినట్లయింది. ఇదిలా ఉంటే భూ రికార్డుల పక్షాళన పేరిట రెవెన్యూ యంత్రాంగం చేస్తున్న కృషి ఫలించడంలేదు. దీనికంతటికి ప్రధాన కారణం సిబ్బంది కోరతనే. మండల స్థాయిలో వచ్చే భూ సమస్యలను పరిష్కారించడానికి తహాశీల్దార్ కార్యాలయాల్లో సిబ్బంది లేకపోవడంతో రోజు రోజుకూ సమస్యలు పంరిష్కారానికి నోచుకోకపోతుండడంతో రైతులు నిత్యం రైతులు కార్యాలయాల చుట్టూ చెప్పలరిగేలా తిరక తప్పడంలేదు.

# సిరిసిల్లకు మెగా పవర్‌లూం క్లస్టర్ ఇవ్వడం లేదు



2లో...

- విభజన హామీలు ఈ బడ్జెట్‌లోనైనా నెరవేర్చాలి
- తెలంగాణ రైల్వేలైన్లపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం
- రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు

# 2023లో బిఆర్‌ఎస్ పార్టీదే అధికారం

2వ పేజీలో...



- నేడు జమ్మికుంటకు కేటిఆర్ రాక
- బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి గంగుల, ఎమ్మెల్సీ పాడికౌశిక్ రెడ్డి
- ఓట్లు అడిగే హక్కు బిఆర్‌ఎస్ పార్టీకే ఉంది
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్

జమ్మికుంట, ప్రభాత వార్త: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీదే అధికారమని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. సోమవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో రాష్ట్ర ఐటి పురపాలక శాఖ మంత్రి తారక రామారావు ముఖ్య అతిధిగా విచ్చేయనున్న బహిరంగ సభ ఏర్పాట్లను ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డితో కలిసి మంత్రి గంగుల పరిశీలించారు. అనంతరం గంగుల మీడియాతో మాట్లాడుతూ.... రానున్న సార్వత్రిక ఎన్నికలలో టిఆర్‌ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలోని 110 నియోజకవర్గాలలో విజయ దుందుభిమోగించి అధికారాన్ని కైవసం చేసుకుంటుందని అలాగే దేశవ్యాప్తంగా కూడా బిఆర్‌ఎస్ పార్టీ సత్తా చాటుతుందని అన్నారు.

# ఫిబ్రవరిలో పోడు భూముల పట్టాల పంపిణీ




2లో...

- రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమం, గిరిజన అభివృద్ధి శాఖ మంత్రి సత్యవతి రాథోడ్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఫిబ్రవరి నెలలో పోడు భూముల పట్టాలను అర్హులకు పంపిణీ చేయడం జరుగుతుందని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమం, గిరిజన అభివృద్ధి వాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు.



# ఫలించని భూ రికార్డుల ప్రక్షాళన

(మొదటి పేజీ తరువాయి..)

గత ఐదేళ్లుగా చేతి రాతల పహాణీల నమోదు వివరాలు లేకపోవడం,ఈ మధ్య కాలంలో మార్పులు జరిగిన భూముల వివరాలు అన్‌లైన్ పహాణిలో లభించక పోతుండడంతో ఎవ్వరి నుంచి భూములు ఎలా మారిందో తెలియని అయోమయ పరిస్థితులు నెలకోన్నాయి. విధానపరమైన నిర్ణయాలు క్షేత్రస్థాయిలో పూర్తిగా ప్రక్షాళన జరగాల్సిందే.. అలా జరగకుండా ఎన్ని సంస్కరణలు చేపట్టినా ప్రయోజనం శూన్యం. చేతి రాతల పహాణి నమోదుకు రెవెన్యూశాఖ చేతులెత్తేయడంతో జిల్లా వ్యాప్తంగా గత 5 ఏళ్లుగా మీసేవ నుంచి కంప్యూటరీ పహాణిలు రైతులకులబించేవి. ఇటీవల ప్రభుత్వం ధరణి వెబ్‌సైట్‌కు శ్రీకారం చుట్టడంతో అన్‌లైన్‌లో గత 5ఏళ్లుగా దొరికే పహాణిలు లబించడంలేదు. కేవలం రైతు పట్టాదారి పాసుపుస్తకంలో నమోదు అయిన భూముల వివరాలు, 1బి రికార్డు వివరాలు మాత్రమే లబిస్తున్నాయి. దీంతో బ్యాంకుల ఎటువంటి రుణాలు పొందాలన్న ప్రస్తుత సంవత్సరం పహాణితోపాటు గత 5ఏళ్లపహాణి రికార్డులతోపాటు సదరు భూములు ఎవ్వరి నుంచి ఏలా పొందారో కూడిన వివరాలు తేవాల్సిందేనని బ్యాంకర్లు తేల్చిచెప్పుతుండడంతో రైతులు తీవ్ర అయోమయానికి గురవుతున్నారు.గత ఏడేళ్లుగా భూములు ఏలా ఎవ్వరినుంచి మారినాయో తేలిపే వివరాలు ప్రస్తుతం రెవిన్యూ శాఖ అధికారులు చేప్పలేని పరిస్థితి దాపురించింది. దీంతో గ్రామాల్లో భూసమస్యలకు మరింత ఆజ్యం పోసినట్లు అవుతుంది..గతంలో ప్రభుత్వం జారీ చేసిన భూమి యజమాన్య హక్కు స్థానంలో ఇటీవల నమూన 26 నింబంధన కింద కొత్త పట్టాదారు పాసుపుస్తకం భూమి యాజమాన్య హక్కు పత్రం జారీచేసింది. ఇదిలా ఉంటే గతంలో జారీ చేసిన భూమి యాజమాన్య హక్కు పత్రంలో 11 కాలములు ఉంటే దాన్ని ఇటీవల 6కాలములకు తగ్గించింది.11 కాలంలో గతంలో ఏదైనఒకరైతు భూమి మార్పిడి జరిగితే దానికి సంబంధించిన పూర్తి వివరాలు ఏ మార్పిడి ప్రకారం జరిగిందో అందులో పొందు పర్చేవారు. ప్రస్తుతం ఆ అవకాశంలేదు.. పైగా ఎవ్వరైనా రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లయితే సదరు రైతు భూమి వివరాలు,రిజిస్ట్రేషన్ డ్యాకమెంట్ నెంబర్‌తో సహ భూమి యాజమాన్య హక్కు పత్రంలో నమోదు చేసే అవకాశం ఉండేది.ప్రస్తుతం అటువంటి అవకాశం లేకుండా పోయింది. రైతు సెంట్ భూమి మారినా గతంలో పొందుపర్చిన భూమి వివరాల పేజీలను పూర్తిగా మార్చి కొత్తగా మరో పేజిలో నమోదు చేయాల్సి వస్తుండడంతో అనతికాలంలో మరో పాసుపుస్తకం పొందక తప్పని పరిస్థితి నెలకోన్నది. ఇదిలా ఉండగా ప్రస్తుతం ఏ రైతు అయిన భూమిని కోనుగోలు చేసినట్లయితే సదరు భూమి మార్పులు జరగలాంటే తోలుత తహశీల్దార్, తర్వాత ఆపరేటర్, సీనియర్‌అసిస్టెంట్,డిప్యూటీ తహశీల్దార్‌లు డిజిటల్ సంతకాలు చేసిన తర్వాత తిరిగి తహశీల్దార్ లాగింగ్ ఫైల్ వెళ్లాల్సి ఉంటుంది. అదే కంప్యూటర్ పహణిలో పేర్లు నమోదులేని రైతు భూమి వివరాలు సరిచేయాలంటే జిల్లా స్థాయిలోని కలెక్టర్,జాయింట్ కలెక్టర్ స్థాయిలోడిజిటల్ సంతకం చేయాల్సి ఉండడంతో తీవ్ర జాప్యం జరుగుతుంది. ఇదిలా ఉంటే ప్రస్తుతం రెవిన్యూ సిబ్బంది వద్ద ఉన్న కంప్యూటరీ పహాణిలో జరిగిన పొరపాట్లను సరిచేసుకోవాడానికి సవరణల అవకాశాలను తహశీల్దార్లకే భాద్యతలు కల్పిస్తే సత్వరమే రైతులకు న్యాయం జరగనుంది.ధరణీ వెబ్ సైట్ వచ్చిన తర్వాత ఏ సర్వేనెంబర్‌లోనైన రికార్డు ప్రకారం ఉండాల్సిన భూమి కంటే పొరపాటునా ఇప్పటికే కంప్యూటరీ పహాణిలో (అర్‌ఎస్‌అర్)గుంట భూమి ఎక్కువ ఉన్న కొత్తగా నమోదు కావాల్సిన భూముల వివరాలు నమోదు కావడంలేదు.. (అర్‌ఎస్‌అర్) కంటే ఎక్కువ ఉన్న భూమిని సదరు సర్వే నుంచి తోలగించాల్సిందే.ఈ ప్రక్రియ పూర్తి కావాలంటే జిల్లా స్థాయిలోని కలెక్టర్,జాయింట్ కలెక్టర్ స్థాయిల్లోని లాగింగ్‌లో సవరణలు జరగాలి.ఇదే పెద్ద తతంగం కాకుండా ఈ చేర్పులు,మార్పులు సైతం స్థానిక తహశీల్దార్ల స్థాయిలోనే పరిష్కారం అయ్యేలా మార్గదర్శకాలు చేయాల్సి ఉంది. కాగా గతంలో మాదిరిగా చేతి రాత పహాణి వివరాలను తయారు చేసిన తరహాలో ప్రతి సంవత్సరం ఒక కటాఫ్ తేదిని పరిగణలోకి తీసుకోని ధరణి పహాణి వివరాలను ప్రింట్ తీసి విధిగా భద్ర పర్చుతే రైతులకు కొంత ప్రయోజనం కలుగుతుంది. అలాగే గతంలో మాదిరిగా భూములు ఏలా మార్పులు జరిగినాయో వివరాలు సైతం ధరణి సైట్‌లో లబించేలా సాఫ్ట్‌వేర్‌ను అఫ్‌డేట్ చేయాల్సి ఉంది. అలాగే గతంలో ఏలా అయితే మీ సేవాకేంద్రాల ద్వారా కంప్యూటరీ పహాణీలో లభ్యమయ్యేవో అదే తరహాలో ధరణి వెబ్‌సైట్‌ద్వారా అందేలా విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది.

# 2023లో బిఆర్ఎస్ పార్టీదే అధికారం

మొదటి పేజీ తరువాయి...



కేంద్రంలో అధికారం కలిగిన బిజెపి పార్టీకి చెందిన ఒక ఎంపి, ఒక ఎమ్మెల్యే ఇద్దరు కలిసి ఉప ఎన్నికల తర్వాత హుజురాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధికి సంబంధించి ఒక శిలాఫలాకాన్ని ఏర్పాటు చేయకపోవడం ఎంత సిగ్గచేటో అర్ధమవుతుందని ఏ మోహం పెట్టుకుని రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఓట్లు అడుగుతారని నర్మగర్భంగా బిజెపి పార్టీకి మంత్రి గంగుల చురకలాంటిచారు.

**బరాబర్ ఓట్లు అడిగే హక్కు మాకే ఉంది...:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు బరాబర్ బిఆర్ఎస్ పార్టీకే ఉందని మంత్రి గంగుల గంటాపదంగా చెప్పారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు అనేక పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తూ ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో జీవించాలని తపనపడే సిఎం దొరకడం తెలంగాణ ప్రజలు చేసుకున్న అధృష్టమని అన్నారు. దళితుల కోసం దళిత బంధు పథకం ప్రవేశపెట్టారని కొనియాడారు. పక్క రాష్ట్రాలు ఇక్కడ అమలు చేసిన పథకాలు చూసి సంతృప్తి చెందడం అలాగే వారి రాష్ట్రంలో ఈ పథకాలన్ని అమలు చేస్తామని చెప్పడం సంతోషదాయమని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు ఉందని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త శక్తివంచన లేకుండా నేడు జరగబోయే రామన్న బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ..... 2001లో టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించినప్పుడు సిఎం కేసీఆర్ ఇదే కాలేజీ మైదానంలో మొదటి సభ నిర్వహించారని ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించిన తర్వాత టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటిఆర్ ఇదే మైదానంలో మొదటి సభ విజయవంతానికి కృషి చేయాలని హుజురాబాద్ గడ్డ బిఆర్ఎస్ అడ్డా అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, జడ్‌పి చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ గెల్లు శ్రీనివాస్ యాదవ్, స్థానిక మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరాం శ్యాం, సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్, పింగిళి రమేష్, పొనగంటి మల్లయ్య, కరీంనగర్ సిపి సుబ్బారాయుడు, హుజురాబాద్ ఏసిపి వెంకట్ రెడ్డి, జమ్మికుంట టౌన్ సిఐ రామచందర్ రావు, రూరల్ సిఐ సురేష్, సిఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణి నూతన డైరెక్టర్ల ఎంపిక పూర్తి

**డైరెక్టర్ ఓపిగా ఎన్‌వికె, పిపిగా జివిఆర్‌లు**

**రామగిరి, జనవరి30, ప్రభాతవార్త:** వార్త తెలుగు జాతీయ దినపత్రిన చెప్పిన విశ్లేషణాత్మక జోష్యం సింగరేణిలో నూతన డైరెక్టర్లుగా ఎంపిక పూర్తయి.. రామగిరి మండలంలోని లాంగ్‌వాల్ ప్రాజెక్టుకు జనరల్ మేనేజర్‌గా పని చేస్తున్న ఏన్‌వికె శ్రీనివాస్‌ను డైరెక్టర్ ఓపి,ఆపరేషన్‌గా, అదే విధంగా మణుగూరు జనరల్ మేనేజర్‌గా పని చేస్తున్న గోపవరం వెంకటేశ్వర రెడ్డి డైరెక్టర్ పిపి, ప్లానింగ్ అండ్ ప్రాజెక్టుగా ఇంటర్వ్యూలో ఎన్నికతారని గత సంచికల్లో "వార్త దినపత్రిక" చెప్పిన చెప్పిన జోష్యం సోమవారం సింగరేణి నుంచి అధికారికంగా వెలువడ్డాయి. వివరాల్లోకి వేళ్ళితే నల్లబంగారు సంస్థ సింగరేణి సంస్థలో నేటిటితో ఖాళీ అవుతున్న రెండు డైరెక్టర్ల పోస్టులకు తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లా, రామగిరి మండలంలో గల మొట్టమొదటి లాంగ్‌వాల్ ప్రాజెక్టుకు జనరల్ మేనేజర్‌గా పని చేస్తున్న ఏన్‌వికె శ్రీనివాస్‌ను డైరెక్టర్ ఓపి,ఆపరేషన్‌గా,అదే విధంగా మణుగూరు జనరల్ మేనేజర్‌గా పని చేస్తున్న గోపవరం వెంకటేశ్వర రెడ్డి డైరెక్టర్ పిపి, ప్లానింగ్ అండ్ ప్రాజెక్టుగా ఎన్నికతారని "వార్త దినపత్రిక""లో పలు విశ్లేషణాత్మక కథనాలు ప్రచురించి పేర్కోనడం జరిగింది. అయితే వార్త తెలుగు దినపత్రిక చెప్పింది చెప్పినట్టు అక్షర జోష్యం వెలువడింది. సోమవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి నేతత్వంలో సింగరేణి సీఎండీ నడిమెట్ల శ్రీధర్ సమక్షంలో 10మంది సీనియర్ జీయంలకు ఇంటర్వ్యూ నిర్వహించి ఇందుల్లోంచి ఇద్దరు జీయంలను "వార్త దినపత్రిక" చెప్పింది చెప్పినట్టుగా అక్షర జోష్యం వెలువడింది.

**ఎన్‌వికె, జీవిఆర్‌లకి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు**

**వార్తలో విశ్లేషణాత్మక కథనాలు సంతోషించదగ్గ విషయం.. కార్మిక నాయకులు**

సింగరేణిలో నూతన డైరెక్టర్లు ఎన్‌వికె, జీవిఆర్‌లు ఎంపికైన సందర్భంగా సంస్థలోని పలువురు కార్మిక యూనియన్ నాయకులు టీబీజీకెఎస్ ఆర్జీ3 మాజీ ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య, సెంట్రల్ కమిటీ కార్యదర్శి పింగిళి సంపత్‌రెడ్డి, బీఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, మణుగూరు బ్రాంచ్ బీఎంఎస్ ప్రధాన కార్యదర్శి వీరమనేని రవీందర్‌రావు, ఆర్జీ3 ఉపాధ్యక్షులు ఆరుకాల ప్రసాద్‌లు ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ జూపాక రాంచంద్రర్‌లు నూతన డైరెక్టర్లు ఎన్‌వికె, జీవిఆర్‌లకు ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా వార్త దినపత్రిక గత వారంరోజులు ముందు నుంచి నేటితో సింగరేణిలో ఖాళీ అయితున్న రెండు డైరెక్టర్ల పోస్టుల ఎంపికపై కసరత్తు అంటూ.? ఎవరిని ఏ డైరెక్టర్ పోస్టు వరించనున్నదో.? అంటూ, ఎంపికైన ఎన్‌వికె, జీవిఆర్‌లు సమర్థవంతగా వారు నిర్వహిస్తున్న పాలనను గుర్తు చేస్తూ పలు విశ్లేషణాత్మక కథనాలు వార్తలో ప్రచురించడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఈసందర్భంగా విశ్లేషణాత్మక కథనంను ముందుగానే క్షణ్ణంగా పాఠకుల ముందుకు తీసుకచ్చిన "వార్త దినపత్రికకు, రామగిరి వార్త రిపోర్టర్ పొన్నం శ్రీకాంత్ కృషి అభినందనీయమన్నారు.





# సిరిసిల్లకు మెగా పవర్‌లూం క్లస్టర్ ఇవ్వడం లేదు

మొదటి పేజీ తరువాయి...

**సిరిసిల్ల బ్యూరో, జనవరి 30, ప్రభాతవార్త**

నేతన్నల కోసం సిరిసిల్లకు మెగా పవర్‌లూం క్లస్టర్ ఇవ్వాలని ఎన్నోసార్లు కోరినా కేంద్రం నుంచి స్పందన లేదని రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు తెలిపారు. సోమవారం సిరిసిల్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో ఎన్నో రకాల వాగ్దానాలను కేంద్ర ప్రభుత్వం రెండు తెలుగు రాష్ట్రాలకు ఇచ్చిందన్నారు. అందులో తెలంగాణకు సంబందించి ఖచ్చితమైన వాగ్దానాలు చేసిందని వరంగల్ ఖాజీపేటలో రైల్వే కోచ్ ప్యాక్టరీ ఏర్పాటు, బయ్యారంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు, విద్యా సంస్థల ఏర్పాటు, పారిశ్రామిక కారిడార్‌లు, రాయితీలు ఇస్తామని అనేక రకాల వాగ్దానాలను 2013లో బిల్లు పాసయినపుడు పార్లమెంట్ సాక్షిగా చట్టంలో రూపొందించడం జరిగిందన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశలో సీట్లు పెంచుతామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ సారి ప్రధానమంత్రి మోడి ఫిబ్రవరి ఒకటిన 9వ బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నారని ఈ చివరి బడ్జెట్‌లోనైనా నిధులు కేటాయించాలని మంత్రి డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన హైదరాబాద్ నుంచి సిద్దిపేట, సిరిసిల్ల, మనోహరబాద్ రైల్వేలైన్ కూడ పూర్తి చేయలేదని విమర్శించారు. ఎనిమిది సంవత్సరాలలో తెలంగాణలో వేసిన రైల్వేలైన్ పొడవు కేవలం వంద మీటర్లు మాత్రమేనని ఇంతకంటే సిగ్గుచేటు ఉంటుందా...?అని ప్రశ్నించారు. తెలంగాణకు కోచ్ ప్యాక్టరీ లేదని మహరాష్ట్ర, గుజరాత్‌లో కోచ్ ప్యాక్టరీలు పెట్టారని కెటిఆర్ తెలిపారు. ఇప్పటికైనా మోడి, నిర్మలాసీతరామన్, కేంద్ర రైల్వేమంత్రి స్పందించి కొత్త రైల్వే లైన్‌లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైల్వేలో సీనియర్ సిటిజన్‌లకు ఇస్తున్న రాయితీలను కూడ కేంద్రం రద్దు చేసిందని వెంటనే రాయితీని పునరుద్దరించాలని మంత్రి కెటిఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణ నుంచి 3 లక్షల 68 వేల కోట్లు కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చామని, తిరిగి తెలంగాణకు కేంద్రం నుంచి కేవలం లక్షా 68 వేల కోట్లు వచ్చాయని తాను చెప్పింది తప్పని నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్దమేనని వెల్లడించారు. 8 సంవత్సరాలలో కేవలం 100 కిలోమీటర్ల రైల్వేలైన్ వేశారని ఇది సిగ్గు చేటని విమర్శించారు. దేశంలోని రైల్వేలైన్‌లలో తెలంగాణలో ఉన్నది 3 శాతం మాత్రమేనని పెర్కొన్నారు. ముఖ్యమంత్రులను, ప్రధానమంత్రులను ప్రజలు ఎన్నుకుంటారని గవర్నర్‌ను ఎవరు ఎన్నుకుంటారని మంత్రి ప్రశ్నించారు. మోడి సిఎంగా ఉన్న సమయంలో రాజకీయాల్లో ఉన్న వారికి రెండు సంవత్సరాలు దూరంగా ఉంటేనే గవర్నర్ వదవులు ఇవ్వాలని చెప్పారని మోడి ప్రధానమంత్రి అయ్యాకా పాటించడం లేదని విమర్శించారు. ఈ సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, తెలంగాణ టెక్స్‌టైల్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షులు తోట ఆగయ్య, సెస్ చైర్మన్ చిక్కాల రామరావు పట్టణ అద్యక్షులు జిందం చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరిలో పోడు భూముల పట్టాల పంపిణీ

మొదటి పేజీ తరువాయి...

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమం, గిరిజన అభివృద్ధి శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్‌లతో కంటి వెలుగు, మన ఊరు మన బడి, పోడు భూములు, పామ్ ఆయిల్, టీచర్‌ల బదిలీలు, జివో 58, 59లపై నిర్వహించి వీడియో సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణతో కలిసి వీడియో సమావేశంలో పాల్గొన్నారు. మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ పోడు భూముల సమస్యకు సంబంధించి సిఎం కెసిఆర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని, ఇప్పటికే క్షేత్ర స్థాయిలో వంద శాతం సర్వే, గ్రామ సభలు పూర్తి చేశామని తెలిపారు. జిల్లా వారీగా మరోమారు సమీక్షించుకొని అర్హులైన ప్రతీ ఒక్కరికి న్యాయం చేయాలని తెలిపారు. మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ పెద్ద ఎత్తున చర్చ జరిగిన సబ్ కమిటీ ఏర్పాటు చేసి సమస్యను కొలిక్కి తీసుకొని రావడం జరిగిందని అన్నారు. పోడు భూముల పట్టాల పంపిణీ అనంతరం మరో ఇంచ్ ఊమి కూడా ఆక్రమణకు గురి కాకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌లకు ఆయన సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలో టీచర్ల బదిలీలు, పదోన్నతులకు సంబంధించి సినీయారిటీ జాబితా, ఖాళీల జాబితా ఆన్‌లైన్‌లో నమోదు చేశామని, మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి 25 కేసలు పరిశీలించామని, జగిత్యాల జిల్లాలో విలీనమైన మూడు గ్రామాలకు సంబంధించిన 11 టీచర్లు కౌన్సెలింగ్ ముందస్తు అవకాశం కల్పించాలని దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ సిఎస్ దృష్టికి తీసుకెళ్లారు. వీడియో సమావేశంలో పెద్దపల్లి ఆర్డీఓ వెంకట మాధవ రావు, మంథని ఆర్డీఓ వీరబ్రహ్మాచారి, కలెక్టరేట్ పరిపాన అధికారి ప్రసాద్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, డిఎఫ్ఓ శివయ్య, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, పంచాయతీ అధికారి చంద్రమౌళి, సంబంధిత అధికారులున్నారు.

# కేసిఆర్ సూచనలతో నాంథేడ్‌లో బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేస్తాం



ప్రభాతవార్త, గంగాధర.
బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు సూచనలతో పార్టీని బలోపేతం చేస్తామని తెలంగాణా రాష్ట్ర మహిళా ఉపాధ్యాక్షురాలు ఆకుల లలిత రాఘవేందర్, తెలంగాణా రాష్ట్రం మున్నూరుకాపు సంఘం యూత్ జనరల్ సెక్రటరీ గంగాధర మండల పరిషత్ అధ్యక్షులు శ్రీరాం మధూకర్, రాష్ట్ర మున్నూరుకాపు సంఘం మహిళా విభాగం కన్వీనర్ బోనాల శ్వేతలు అన్నారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు బోయిన్‌పల్లి వినోద్‌కుమార్‌తో ముఖ్యమంత్రిని సోమవారం కలిశారు. మహారాష్ట్రలోని నాంథేడ్‌లో ఫిబ్రవరి 5న జరిగే ముఖ్యమంత్రి సభ సందర్భంగా నాంథేడ్ జడ్పి చైర్మన్, మున్సిపాల్ చైర్మన్, జిల్లాపరిషత్ ఎంప్లాయిస్ యూనియన్‌లను, జిల్లా అధ్యక్షులు శ్రీ బాబురావు పజర్వాడ్ నాంథేడ్ టీచర్‌యూనియన్ అధ్యక్షులు శ్రీవెంకట్ గంధపవడ్ దర్మబాద్ మాజీ మేయర్ దిగంబర్ లక్వావార్‌లను ముఖ్యమంత్రితో కలిసినట్లు తెలిపారు. ఈసందర్భంగా మహారాష్ట్ర లోని నాంథేడ్‌లో కీలక భాధ్యతలు తీసుకొని సభను విజవంతం చేయడంలో ముఖ్యపా౦ త పోషించాలని సూచించినట్లు తెలిపారు. ఈకార్య క్రమంలో గడిల శ్రీరాములు లచ్చిరెడ్డి, సొసైటి చైర్మన్ మాక్కూరు, నిజామాబాద్ టౌన్ మహిళా మున్నూరుకాపు అధ్యక్షురాలు పాల్గొన్నారు.

## డైరెక్టర్ పాగా బలరాం నాయక్‌కి అదనంగా పోస్టు

రామగిరి, జనవరి30, ప్రభాతవార్త

దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి సంస్థ. ఇందులో సమర్థవంతంగా ఫైనాన్స్ డైరెక్టర్‌గా నేనావత్ బలరాం నాయక్ (ఐఆర్ఎస్) పని చేస్తున్న విషయం విధితమే. నేటివరకు డైరెక్టర్ పాగా కొనసాగిన సావాల్గే చంద్రశేఖర్ నేటితో పదవిరమణ చేయనున్నారు. ఈక్రమంలో సింగరేణి సంస్థలో డైరెక్టర్ ఫైనాన్స్ డైరెక్టర్‌గా నేనావత్ బలరాం నాయక్ (ఐఆర్ఎస్) సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారని బదిలీ కార్మికునుంచి మొదలుకొని సీఎండీ వరకు మంచి గుర్తింపు ఉంది. ఈక్రమంలో నేటితో ఖాళీ అయ్యితున్న డైరెక్టర్ పా, పోస్టును అదనంగా ఫైనాన్స్ డైరెక్టర్‌గా నేనావత్ బలరాం నాయక్ (ఐఆర్ఎస్)కి అప్పజెప్పుతూ సింగరేణి సీఎండీ నడిమెట్ల శ్రీధర్ సోమవారం సాయంత్రం ఉత్తర్వులు ఇచ్చారు.

## సర్పంచ్ తండాలో పౌరహక్కుల దినోత్సవం



రుద్రంగి, ప్రభాతవార్త :
రుద్రంగి మండలం సర్పంచ్ తండాలో పౌర హక్కుల దినోత్సవాన్ని సోమవారం నిర్వహించినట్లు తహసీల్దార్ భానునకర్ తెలిపారు. ఈ సందర్భంగా అంటరానితనం నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని, ప్రజలందరూ సోదరభావంతో ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం అంటరానితనం నిర్మూలనకై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సరనపంచ్ ఎం.రమణయ్య, డిప్యూటీ తహసీల్దార్ మల్లయ్య, ఏఈవో విజయ్, సిఆర్‌పి శ్రీవాణి, బి.రాజు, ఏపీఎం, ఐకెపి సెర్ప్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మౌనిక, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఏఎల్‌పి జీయంగా ఏఎల్‌పి జీయంగా వెంకటేశ్వర్లు

రామగిరి, జనవరి30, ప్రభాతవార్త

రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టు జనరల్ మేనేజర్‌గా కె.వెంకటేశ్వర్లను నియమిస్తూ సోమవారం సాయంత్రం కొత్తగూడెం సింగరేణి కార్పొరేట్ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. వివరాల్లోకి వెళ్ళితే మండలంలోని సింగరేణి సంస్థ అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టు జనరల్ మేనేజర్‌గా ప్రస్తుతం సోమవారం వరకు పనిచేసిన జీయం ఎన్‌వికె శ్రీనివాస్‌ను డైరెక్టర్ ఓపి, ఆపరేషన్‌గా ఎంపిక అవ్వడంతో ఆయన స్థానంలో నూతన జీయంగా కొత్తగూడెం కార్యయలంలో (డైరెక్టర్ ఆపరేషన్స్‌లో జీయంగా)పనిచేస్తున్న కె. వెంకటేశ్వర్లను నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చింతకుంట

ఎలిగేడు, ప్రభాతవార్త :
ఎలిగేడు మండల నర్సాపూర్ గ్రామానికి చెందిన తంగేళ్ల లింగయ్య 68 గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం ఉదయం మృతి చెందాడు మృతుని కుటుంబాన్ని సోమవారం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశాడు వీరి వెంట శివపల్లి సర్పంచి శ్వేత, సంతోష్‌రావు, రియాజ్ ఉన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.
ముత్తారం మండలం మైదంబండ గ్రామానికి చెందిన దాసరి పోశాలు, బందారపు సారమ్మ ఇటీవల అనారోగ్యానికి గురి కాగా ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు దాసరి పోశాలుకు 16వేల రూపాయల, బందారపు సారమ్మకు 22వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు అయ్యాయి. మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాలతో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బియ్యాని శివకుమార్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బూడిద శ్రీనివాస్ వారికి చెక్కులను సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బియ్యాని మహేందర్, పందుల భాస్కర్, ఎర్రం మొగిలి, గసిగంటి సాగర్, ఎర్రం సంతోష్, బియ్యాని రాజబాబు, రాజేందర్, కలవేన కుమార్, ఎర్రం సురేష్, నర్సయ్య, దార శంకర్ తదితరులున్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు

ముత్తారం, ప్రభాతవార్త.



మ ు త ా ్త ర ం మండలంలోని మైదంబండ గ్రామానికి చెందిన కన్నాల రమేష్ తల్లి కన్నాల లక్ష్మి ఇటీవల మృతి చెందగా, సోమవారం ఆమె దశ దిన కర్మ జరిగింది. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, మాజీ జడ్పీటీసి చొప్పరి సదానందం పాల్గొని మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబానికి ధైర్యం చెప్పి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బియ్యాని శివకుమార్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బూడిద శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గసిగంటి సాగర్, తదితరులున్నారు.

## మహాత్మ గాంధీ ఆశయాలను కొనసాగిద్దాం

ముత్తారం, ప్రభాతవార్త.
జాతిపిత మహాత్మ గాంధీ ఆశయాలను ప్రతీ ఒక్కరూ కొనసాగించాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. కార్యక్రమంలో మాజీ మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ అజీం ఖాన్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, ఎస్సీ సెల్ ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎడవేన సంపత్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు వాజీద్ పాషా, ఉపాధ్యక్షుడు షరీఫ్ పాషా, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు గాదం శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు గోవిందుల పద్మ ఆనంద్, చొప్పరి సంపత్, వార్డు సభ్యులు దొంతుల రాకేష్, ఆకోజు అశోక్, సీనియర్ నాయకులు అల్లం సంపత్, లక్కం ప్రభాకర్, తీగల సత్యనారాయణ రావు, తాళ్లపల్లి విష్ణు, దాసరి చంద్రమౌళి, రత్న కొమురయ్య, చెలుకల జితేందర్, చేరాల వెంకట్రాజం, కోట ఎల్లయ్య, రావల్లి సురేందర్, మాదాసి రాజయ్య, చొప్పరి సదయ్య, ముత్తారం మండల సోషల్ మీడియా ఇన్‌ఛార్జి కోల విజయ్ తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

## డైరెక్టర్ పా, చంద్రశేఖర్‌కు సన్మానం

రామగిరి, జనవరి30, ప్రభాతవార్త



సింగరేణి సంస్థలో సమర్థవంతంగా విధులు నిర్వహించి నేటితో పదవిరమణ చేస్తున్న డైరెక్టర్ పా, సావాల్గే చంద్రశేఖర్‌ను రామగిరి మండలంలోని సింగరేణి కాంట్రాక్టర్లు శాలువాతో ఘనంగా సన్మానించారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థలోని ఆర్జీ3 సివిల్ కాంట్రాక్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో చంద్రశేఖర్‌ను సోమవారం కొత్తగూడెంలో కలిశారు. ఈసందర్భంగా ఆయనను ఆర్జీ3 సివిల్ కాంట్రాక్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛమించ్చారు. ఈకార్యక్రమంలో ఆర్జీ3 సివిల్ కాంట్రాక్టర్ల అసోసియేషన్ వనం రాంచందర్‌రావు, తప్పుతి కృష్ణ యాదవ్, నాడెం శంకర్ పటేల్, కొమ్ము సతీష్, మ్యాదరవేని కుమార్ యాదవ్, నరేష్ యాదవ్ తదితరులున్నారు.

## స్వాతంత్ర పోరాటంలో గాంధీ పాత్ర కీలకం సర్పంచులు సింధుజ,కావేరి

ఎలిగేడు, ప్రభాతవార్త :
ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్రం తీసుకురావడంలో గాంధీజీ పాత్రకి కీలకమని ఎలిగేడు, ధూళికట్ట సర్పంచులు సింధుజ, గొల్లె కావేరి భూమేష్ అన్నారు. సోమవారం గాంధీ వర్ధంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటం హింసకు తావు ఇవ్వకుండా అహింస ద్వారానే స్వాతంత్రం రావాలని కోరిన వ్యక్తి గాంధీజీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి కే.వెంకటేశ్వరరావు, వైద్యాధికారి నిస్సి క్రిస్టినా, అంగన్వాడి సూపర్‌వైజర్ సూర్యకళ, హెల్త్ ఆఫీసర్ శ్రావణి, ఆరోగ్య మిత్ర సునీత, ఎఎన్ఎం దేవేంద్ర, అంగన్వాడి టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

## బోయ వాల్మీకి సంఘ భవనం కోసం వినతి పత్రం



ఎలిగేడు, ప్రభాతవార్త :
ఎలిగేడు మండలం లాలపల్లె గ్రామంలోని వాల్మీకి కులస్తుల కోసం కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని సోమవారం పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో బోయ వాల్మీకి సంఘం గ్రామశాఖ అధ్యక్షుడు గుడుగుల రాజేశం వినతి పత్రం అందజేశారు. వీరి వెంట ఎలిగేడు ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి, బద్దం తిరుపతిరెడ్డి, బసంపల్లి రాజేశం, అనిల్, మహి, శ్రీను, హనుమంతు, భూమేష్, సదయ్య, ఉన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ

ఎలిగేడు, ప్రభాతవార్త :
జూలపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామంలోని కొమ్ము సతీష్ యాదవ్, ఉస్మానియా విద్యార్థి నాయకుని సోదరుడు కొమ్మురాజు ఇటీవల మృతి చెందడంతో సోమవారం ఎమ్మెల్సీ తానుపర్తి భాను ప్రసాదరావు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఎమ్మెల్సీ వెంట నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నల్ల మనోహర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నర్సిని సుధాకర్ రావులు, జూలపల్లి వైసిపి మొగురం రమేష్‌లు ఉన్నారు.

# బాలికలు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్ళాలి

**వీణవంక, ప్రభాత వార్త:**
బాలికలు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్ళాలని వీణవంక మండల వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్ జిల్లా శిశు సంక్షేమ శాఖ ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాల లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.... బాలల హక్కులు, ముఖ్యంగా బాలిక సాధికారత కోసం ప్రభుత్వం చేస్తున్న పతకాలను, బాలికల విద్యా కోసం కస్తురిబా బాలికలు, గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేశారని, వారి పరిరక్షణ కోసం పోక్సో 2012 చట్టం, చైల్డ్ ప్రొటెక్షన్ పాలసి, బాల్య వివాహాల నిరోధ చట్టం 2016 వంటి వాటిపైన అవగాహన కల్పించారు. బాలలకు ఏదైనా ఆపద ఉంటే 1098, 100,181ఉచిత నంబర్‌కు ఉపయోగించుకో వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాజిరెడ్డి, చైల్డ్ లైన్ 1098 సభ్యులు దూడం కుమారస్వామి, సూపర్‌వైజర్ శశికిరణ్మయి, శ్యామల, అంగన్‌వాడీ టీచర్స్, కళాశాల టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.



# రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలి

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**
తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో సర్పంచ్ మల్లెత్తుల అంజయ్య ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించగా జిల్లా ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి సభ్యులు ఎలుక ఆంజనేయులు మాట్లాడుతూ.... రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని తెలిపారు. దళిత బిడ్డలు బాగ చదువుకోవాలని, చదువుతూనే సమాజంలో గొప్ప గొప్ప స్థానాల్లో ఉంటారని, పౌర హక్కులను ఎలా వినియోగించుకోవాలి తెలిపి, దళితులు ఏదైనా సమస్యలు ఎదుర్కొన్నట్లుయితే వాటిని పరిష్కరించడమే పౌర హక్కుల సాధన అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సత్తిరెడ్డి, తహశీల్దార్ కనకయ్య, ఆర్ఐ అనిల్, ఏపిఎం కిరణ్, దళిత నాయకులు చెవుల మల్లేశం, అనిల్, తుంగ భాస్కర్, కర్ర రవి, నర్సయ్య, మామిడి లత, జీవన్ తదితరులు గ్రామస్థులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు రాగి జావా, గ్లాసులు పంపిణీ

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**



తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి ప్రాథమిక పాఠశాలలో వేముల కనకయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు వేముల సంపత్, వేముల అనిల్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు రాగి జావా, గ్లాసులను సర్పంచ్ మేడి అంజయ్య చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేడి అంజయ్య, ఉప సర్పంచ్ అనిల్ గౌడ్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రవీందర్, మైపాల్ రెడ్డి, చైర్మన్ గుంటి భాస్కర్, గోవింద రావు, సంపత్, వేణు కుమార్, ఆంజనేయులు గౌడ్, శ్రీనివాస్ యాదవ్, సారయ్య, వెంకటేష్, శ్రీనివాస్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, చంద్రమౌళి, అనిల్, పరశురాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు. .

# ఇసుక క్వారీ పనులను అడ్డుకున్న పరిరక్షణ సమితి

**వీణవంక, ప్రభాత వార్త:**




వీణవంక మండలం కోర్కల్ గ్రామ మానేరు ఇసుక క్వారీ పనులు ప్రభుత్వం నుండి మంజూరు కాగా సదర్ కాంట్రాక్టర్ పనులను రెండు రోజుల నుండి పనులకు సిద్ధం కాగా సమాచారం అందుకున్న మానేరు పరిరక్షణ సమితి బృందం అడ్డుకుని పనులను నిలిపివేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, సందీ సురేందర్ రెడ్డి, అలుగుపల్లి కోమల్ రెడ్డి, కొలిపాక తిరుమల్, పూదరి అనిల్, దాగు అశోక్ రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పైరవీలేని పథకం కళ్యాణలక్ష్మి పథకం



**ముస్తాబాద్, ప్రభాతవార్త :**
మండలంలో కళ్యాణలక్ష్మి పథకం లబ్ధిదారులకు డెబ్బై నాలుగు చెక్కులు మంజూరు కాగా సోమవారం ఎంపీపీ జనగామ శరత్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య, ప్రజాప్రతినిధులు, నాయకులు, రెవెన్యూ అధికారులతో కలిసి మండలంలోని తెర్లుమద్ది, మోర్రాపూర్, బదనకల్, మోహినికుంట, మద్దికుంట, మోర్రాయిపల్లె, చీకోడు, గోపాల్‌పల్లె, నామాపూర్ గ్రామాల్లో నలభై చెక్కులను పంపిణీ చేశారు. మిగతా చెక్కులను మంగళవారం పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ జనగామ శరత్‌రావు మాట్లాడుతూ పైరవీలు అవసరం లేని పథకం కళ్యాణలక్ష్మి పథకమని లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి డబ్బులు జమచేసి నేరుగా వారి గ్రామాల్లోకి వచ్చి వారి చేతికి చెక్కులు ఇచ్చే ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదని, ఒక్కొక్కరికి లక్షా ఒక వంద పదహారు రూపాయల చొప్పున డెబ్బై నాలుగు లక్షల ఎనిమిది వేల ఐదు వందల నాలుగు రూపాయలు మంజూరు కావడం, అట్టి చెక్కులను మా అక్కా, చెల్లెళ్ళకు నేరుగా పంపిణీ చేసే అవకాశం మంత్రి కేటీఆర్ మాకు కల్పించడం మా అదృష్టంగా భావిస్తున్నాం అన్నారు. చెక్కులు తీసుకుంటున్నప్పుడు ఆడబిడ్డల కళ్ళల్లో ఆనందాన్ని చూస్తేనే కేసీఆర్‌ను లబ్ధిదారులు ఎప్పుడూ మర్చిపోరనే విషయం అర్థమవుతుందని అన్నారు. జడ్పీటీసీ గుండం నర్సయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ఇంటికి కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని లబ్ధిదారులు కేసీఆర్, కేటీఆర్‌ను మర్చిపోవదనదని కేసీఆర్‌పై మీకు ఉన్న అభిమానాన్ని అవకాశం వచ్చినప్పుడల్లా ఓటు రూపంలో చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నామాపూర్ సర్పంచ్ వెల్ముల విజయ, రాంరెడ్డి, మండల రైతుబంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్‌రావు, మాజీ వైస్ ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, సీనియర్ నాయకులు సుధాకర్‌రావు, వెల్ముల రవీందర్‌రెడ్డి, తాడేపు అనిల్, ప్రమోద్‌రావు, దేవేందర్, వకీల్, కొత్తపల్లి నారాయణ, బాలచంద్రం, ఆయా గ్రామాల్లో ఆ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. డెబ్బై నాలుగు లక్షల ఎనిమిదివేల ఐదువందల ఎనభై నాలుగు రూపాయల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

# కోరుట్ల వార్త

## పోలీసుల అదుపులో నాగు సాధువులు



**మల్యాల, ప్రభాత వార్త:**
మల్యాల మండలంలో సోమవారం ఏడుగురు వ్యక్తులు గల సాధువులు అనుమానాస్పందంగా తిరుగుతున్నట్లు, వారి పట్ల ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నట్లు చెలరేగింది. ఈ మేరకు పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు మల్యాల పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. ఈ సందర్భంగా ఏడుగురు వ్యక్తులు గల నాగు సాధువులను పోలీసులు అదుపులోకి తీసుకుని వారి వివరాలు సేకరించారు. కాగా వారు తెలిపిన సమాచారం మేరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పూర్తిస్థాయి పరిశీలన జరిపారు. ఈ మేరకు సదరు నాగు సాధువులపై ఎలాంటి నేర చరిత్ర గల కేసులు ఎక్కడ లేనందున వారిని విచారించి విడిచిపెట్టినట్లు మల్యాల ఎస్ఐ మంద చిరంజీవి తెలిపారు.

## డైరెక్టర్ 'పా'గా బలరాంకు అదనపు బాధ్యతలు


**గోదావరిఖని, ప్రభాతవార్త.**
సింగరేణి సంస్థ డైరెక్టర్ ఫైనాన్స్‌గా కొనసాగుతున్న బలరాంకు సంస్థలో అత్యంత కీలకమైన పర్సనల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ వెల్ఫేర్ అదనపు బాధ్యతలను అప్పగిస్తూ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నడిమెట్ల శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## బిజెపిలో చేరిక

**పాలకుర్తి, ప్రభాతవార్త.**
కన్నాలకు చెందిన పలు పార్టీ నాయకులు సోమవారం బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీ తీర్థం పుచ్చుకున్న వారిలో కన్నాల వార్డు సభ్యులు కంకటి శ్రీనివాస్, ఇతర నాయకులు బుర్ర సది, గండి కోట బొబ్బిలి రాజు, గోరే మోహన్, సట్ల అశోక్, మాచర్ల సంతోష్ కుమార్, మల్లా సురేందర్, కొండపల్కల రాజశేఖర్, పెద్దపల్లి జిల్లా తీన్మార్ మల్లన్న టీం సభ్యులు లక్ష్మణ్ రావు, బండి రవి తదితరులున్నారు.కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు తొగరి తిరుపతి తదితరులున్నారు.

## బిజెపి నేతల ముందస్తు అరెస్ట్ అప్రజాస్వామికం

**వీణవంక, ప్రభాత వార్త:**
హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట పట్టణానికి నేడు పలు అభివృద్ధి పనుల శంఖుస్థాపన కోసం రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కె. తారక రామారావు విచ్చేస్తున్న సందర్భంగా సోమవారం ముందస్తుగా బిజెపి నేతలను అరెస్టు చేయడం అప్రజాస్వామికం అని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి విమర్శించారు.



# జగిత్యాల వార్త

## మహాత్మునికి ఘన నివాళి అర్పించిన అల్ఫోర్స్



కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త

బ. ా ం ్ త ్ ద ే శ స్వతంత్రానికి మహాత్మా గాంధీ చేసిన కృషి చాలా చిరస్మరణీయమైనదని, గొప్పధని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా: వి. నరేందర్‌రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో మహాత్మ గాంధీ గారి వర్ధంతి సందర్భంగా అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసినటువంటి మహాత్మా నీకు వందనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంతకుముందు గాంధీజి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వీరు మాట్లాడుతూ గాంధీజి చూపెట్టిన అహింసా మార్గాన్ని తప్పనిసరిగా పాటించి పలు సమస్యలకు పరిష్కారం చూపుతుందని చెప్పారు. నేడు భారతదేశానికి ప్రపంచానికి దిక్సూచిగా కొనసాగడానికి గాంధీజి సూచనలే చాలా ఉపకరిస్తున్నాయని గుర్తు చేస్తూ వారికి సంతాప సూచకంగా పాఠశాలలో విద్యార్థులచే రెండు నిమిషాల పాటు మౌనం పాటింపచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విప్రో సంస్థకి ఎన్నికైన అల్ఫోర్స్ విద్యార్థినులు



కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త

గత సంవత్సరం న ్ వ ం బ ర ్ ల ో జా తీ య ం స్థా యి లో జరిగిన విప్రో సంస్థ ని ర ్వ హి ం చి న ్ ఇంటిగ్రేటెడ్ లర్నింగ్ ప్రోగ్రాం అల్ఫోర్స్ మహిళా డిగ్రీ పీజీ కళాశాల విద్యార్థినులు కుమారి యస్ జాహ్నవి, బీఎస్సీ (డేటా సైన్స్) తృతీయ సంవత్సరం, ఎ హేమ, బీఎస్సీ (కంప్యూటర్ సైన్స్) ఎంపికైనారు. గత వారం జనవరి 27న విప్రో సంస్థ నుండి నియామకపు పత్రాలను ఈమెయిల్ ద్వారా అందుకున్నారు. విప్రో సంస్థలో స్కాలర్ ట్రైనీ ఉద్యోగంతో బాటు ఉన్నత విధ్యాభ్యాసానికి స్కాలర్‌షిప్ గెలుచుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థినులు నిర్వహిస్తున్న ప్రత్యేక నైపుణ్య శిక్షణా కార్యక్రమాలతో ఉద్యోగాల ఎంపికలలో రానిస్తున్నారని, జాతీయస్థాయిలో తమ కళాశాల విద్యార్థిని ప్రతిభ కనబరిచి, ఉద్యోగానికి ఎన్నిక అవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్, టిపిఓ డా.బి.విజయలక్ష్మి అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## కన్నాల లారీ అసోసియేషన్ అధ్యక్షులుగా యూనిస్ ఖాన్

పాలకుర్తి, ప్రభాతవార్త.

కన్నాల లారీ అసోసియేషన్ అధ్యక్షులుగా యూనిస్ ఖాన్ ఎన్నుకున్నారు. ఇటీవల వరకు అధ్యక్షునిగా కొనసాగిన కంకటి శ్రీను రాజీనామా చేయడంతో అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా యూనిస్ ఖాన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు లారీ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో లారీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పీట్ల గోపాల్ సమావేశాన్ని నిర్వహించి అందరి అభిప్రాయం మేరకు యూనిస్ ఖాన్‌ను అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తన ఎన్నిక పట్ల యూనిస్ ఖాన్ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి అధికారులు ప్రతిరోజు నిర్మాణ పనులు పరిశీలించాలి అధికారులు అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు**

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

అభివృద్ధి పనులు తర్వగా పూర్తి చేయాలని,పనుల్లో నాణ్యత లోపిస్తే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల రూరల్ మండలం సంగంపల్లి గ్రామంలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా రూ.72 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి,గ్రామాలలో రూ.10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్.

హబ్సి పూర్ గ్రామంలో...

జగిత్యాల రూరల్ మండల హబ్సి పూర్ గ్రామంలో రూ.15 లక్షలతో సిసిరోడ్డు నిర్మాణోనికి భూమిపూజ చేసి గ్రామంలో గౌడ,పద్మశాలి,మున్నూరుకాపు,మాల,మాదిగ,కుల సంఘ భవనాలు నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్.గ్రామానికి చెందిన ముగ్గురు లబ్దిదారులకు రూ.70 వేల రూపాయల విలువగల చెక్కులను అందజేసి,పొడేటి శంకర్ అనారోగ్యంతో మరణించగా వారి కుటంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే,జెడ్పి చైర్‌పర్సన్.

సోమనపల్లి గ్రామంలో....

జగిత్యాల రూరల్ మండల సోమన్‌పల్లి గ్రామంలో ఆర్ఎంపి రవి,వారి అనుచరులు బిజెపి,కాంగ్రెస్ పార్టీలకు చెందిన 30 మంది బిఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై ఎమ్మెల్యే,జెడ్పి చైర్‌పర్సన్ సమక్షంలో పార్టీలో చేరగా బిఆర్ఎస్ పార్టీ కండుగా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.గ్రామంలో ఎస్సీ కాలనీలో రూ.10 లక్షలతో సిసిరోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసి,గ్రామంలో ఇద్దరు లబ్దిదారులకు సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.30 వేల విలువగల చెక్కులను అందజేశారు.

చల్‌గల్ గ్రామంలో....

జగిత్యాల రూరల్ మండల చల్‌గల్ గ్రామంలో రూ.46 లక్షలతో,తాటిపల్లి గ్రామంలో రూ.64 లక్షలతో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి తాటిపల్లి గ్రామంలో రూ.15 లక్షలతో సిసిరోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జగన్మోహన్,ఎంపిపి రాజేంద్రప్రసాద్, పాక్స్ చైర్మన్ సందీప్‌రావు,,మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం,మండల రైతు బందు సమితి కన్వీనర్ నక్కల రవీంధర్‌రెడ్డి,మాజీ జెడ్పిటిసి ఎల్లారెడ్డి, సర్పంచుల ఫోరం చెరుకు జాన్,యూత్ అధ్యక్షులు సురేంధర్‌రెడ్డి,ఎంపిడివో రాజేశ్వరి, ఏఎంసి వైస్ చైర్మన్ ఆఫీస్,ఎంఈవో గాయత్రి, ఉపాధ్యాయులు,ఎస్ఎంసి చైర్మన్, సర్పంచ్‌లు,ఉప సర్పంచులు, ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు,పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికులకు పెరిగిన వేతనాలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ పరిధిలోని రైస్ మిల్స్‌లో పని చేస్తున్న కార్మికులకు 30శాతం వేతనాలు పెరిగినట్లు రైస్ మిల్లర్స్ హమాలీ సంఘం కార్పొరేషన్ అధ్యక్షులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్ తెలిపారు. సోమవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల రైస్ మిల్స్ యాజమానులతో పలు మార్లు చర్చలు జరిగినట్లు




తెలిపారు. ఈ చర్చలు సఫలమై వేతనాలు పెంచేందుకు యాజమానులు ఒప్పుకున్నట్లు తెలిపారు. రైస్ మిల్లులో పని చేస్తున్న కార్మికులకు నెలకు 1500 రూపాయలు, స్వీపర్‌కు వెయ్యి రూపాయలు, ఆపరేటర్‌కు రూ.2వేల చొప్పన వేతనాలు అదనంగా పెరిగినట్లు స్పష్టం చేశారు. ఆపరేటర్లకు 50 కిలోల బియ్యం ఉచితంగా ఇవ్వడం, బోనస్ రూ.2400, బట్టలకు రూ.2400 ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైస్ మిల్లుల యాజమానులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో నాయకులు లక్ష్మణ్, రవి, మొగిలి, రాజయ్య, కొమురయ్య, కనకయ్య, సమ్మయ్య, మల్లయ్య తదితరులున్నారు.

# ప్రతీకార జ్వాలలో రౌడీ షీటర్స్

గోదావరిఖని, ప్రభాతవార్త.

రౌడీల మధ్య తలెత్తిన విబేధాలు హత్యలకు దారి తీస్తున్నాయి. గోదావరిఖని హనుమాన్ నగర్ ఏరియాకు చెందిన మంథని సుమన్, దనాల చంద్రశేఖర్ మధ్య విబేధాలు తలెత్తడంతో 2020వ సంవత్సరం జూన్ 20వ తేదీన మంథని సుమన్ తన బ్యాచ్‌తో హనుమాన్‌నగర్‌లోనే చౌరస్తా సమీపంలో రాత్రి 8గంటల ప్రాంతంలో దాడి చేసి హతమార్చారు. ఆ హత్యకు ప్రతీకారంగా గత రాత్రి తొమ్మిది గంటలు కాకముందే మంథని సుమన్ అనే యువకున్ని గోదావరిఖని నడి చౌరస్తాలో దనాల చంద్రశేఖర్ మరో ఇద్దరు యువకులు కలిసి కత్తులతో దాడి చేసి అత్యంత కిరాతకంగా కేవలం ఒకటి, రెండు నిమిషాల సమయంలోనే సుమన్‌పై విరుచుకు పడి హత మార్చారు. రక్తపు మడుగులో పడిన సుమన్‌ను ఆసుపత్రికి తరలించే సమయంలోనే మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. దీంతో దనాల శివ శంకర్ సోదరుడు దనాల చంద్రశేఖర్ చేసిన హత్యతో ఈ గ్రూపుల మధ్య పగలు చల్లారిపోయినట్లేనా అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే మొదటిసారి హత్యకు గురైన దనాల



వారి కుటుంబంలో గానీ ఇటు మంథని సుమన్ కుటుంబంలో కూడా బయటకు వచ్చే వారు త్వరలో కనిపించకపోవడంతో ఈ రెండు గ్రూపుల మధ్య ఇక వార్ ఉండకపోవచ్చు అని పోలీసు వర్గాలు భావిస్తున్నారు.

### సుమన్ ది సుపారీ మర్డరా ?

ఇది ఇలా ఉండగా గత రాత్రి జరిగిన హత్య దనాల చంద్రశేఖర్ జరిపిన సుమన్ హత్య దూరం ప్రాంతం నుంచి ఒక యువకున్ని హత్యకు ఛార్జి మాట్లాడుకొని ఈ హత్య చేయించారని పట్టణంలో ప్రచారం జరుగుతుంది. గతంలో పిడి యాక్ట్‌తో జైలుకు పోయిన చంద్రశేఖర్ అక్కడ ఏర్పడిన పరిచయంతో ఈ పరిచయాన్ని వినియోగించుకొని ఈ సుపారికి ఏర్పడినట్లు పలువురు భావిస్తున్నారు. అలాగే ఈ హత్యకు స్థానికులు ఎవరూ సహకరించకపోవడంతో ఇలా సుపారీకి సిద్ధమైనట్లు కూడా చర్చలు జరుగుతున్నాయి.

### ఉద్రిక్తత నడుమ అంతిమయాత్ర

ఇది ఇలా ఉండగా మంథని సుమన్ అంతిమయాత్ర ఉద్రిక్తత నడుమ జరిగింది. అంతిమ యాత్రలో సుమన్ స్నేహితులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఒక దశలో డిజె సౌండ్ అనుమతించినప్పటికీ అంతలోనే కొందరు యువకులు హంగామా చేయడంతో డిజెలను తిరస్కరించారు. చౌరస్తాలో కొద్ది సేపు టపాసులు పేల్చి సుమన్ మిత్రులు వీడ్కోలు పలికారు. ఏది ఏమైనా ఇక మీద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. పట్టణంలో అవసరమైతే సెక్షన్‌లు పెట్టి కట్టడి చేయడానికి సిద్ధమవుతున్నారు. గోదావరిఖని ఎసిపి గిరి ప్రసాద్, వన్‌టౌన్ సిఐ గంగాధర రమేష్ బాబు, ప్రసాద్ రావు ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో నవజాత శిశువులు మృతి

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో నవజాత శిశువులు మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే శిశువులు మృతి చెందారని ఆస్పత్రి ఎదుట బాధితులు ఆందోళనకు దిగారు. గర్భిణీ భర్త మహమ్మద్ ఇర్ఫాన్ వివరాల ప్రకారం నిజాంపురకు చెందిన షహిస్త ఫర్వీన్ అనే 5నెలల గర్భిణీకి కవల పిల్లలు ఉన్నారని నిర్ధారణ కావడంతో స్థానిక ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో గత రెండు నెలలుగా చికిత్స పొందుతుంది. ఆదివారం



రాత్రి ఆ గర్భిణీకి అత్యవసర చికిత్స కావడంతో ఆస్పత్రికి రాగానే గర్భిణీ పరిస్థితి ఇబ్బందిగా ఉందని డెలివరీ చేయడంతో నవజాత శిశువులు మృతి చెందారన్నారు. డాక్టర్ నిర్లక్ష్యంతోనే శిశువులు మృతి చెందారని, తన భార్యకు కుట్లు వేస్తే పిల్లలు బతికేవారని విలపించారు. ఈ విషయమై వైద్యుల వివరణ కోరగా అర్ధరాత్రి సమయంలో ప్రమాదమైన స్థితిలో ఆస్పత్రికి వచ్చారని, ఆ గర్భిణీకి అప్పటికే శిశువు బయటకు రావడాన్ని గుర్తించామన్నారు. గర్భిణీ ప్రాణాలను రక్షించేందుకు డెలివరీ చేయాల్సి వచ్చిందని, 5నెలల నవజాత శిశువులు మృతి చెందారని, గర్భిణీని ప్రాణాలతో రక్షించగలిగామన్నారు. ఈ విషయంలో తమదేమి తప్పులేదని, గర్భిణీ ఆరోగ్య స్థితిని కుటుంబ సభ్యులు గుర్తించకపోవడంతోనే ఈ ఘటన చోటు చేసుకుందన్నారు.

## కెజిబివి పాఠశాలకు టెలివిజన్ బహుకరణ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:




మండలంలోని కల్లూర్ గ్రామ శివారులో గల కస్తూర్బ గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులకు ఎల్ఈడి టెలివిజన్‌ను అయిలాపూర్ గ్రామానికి చెందిన బింగిసారపు శ్రీకాంత్ విద్యార్థుల సౌకర్యార్థం బహుకరించారు. ఈసందర్భంగా సర్పంచ్ వనతడుపుల అంజయ్య శ్రీకాంత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమలత,కార్యదర్శి ప్రశాంత్,కారోబార్ ప్రమోద్,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఇల్లందకుంటలో సివిల్‌రైట్స్‌డే

ప్రభాతవార్త, ఇల్లందకుంట :

మండలంలోని ఇల్లందకుంట గ్రామంలో సోమవారం సివిల్ రైట్స్‌డే కార్యక్రమాన్ని మండల తహసీల్దార్ టి.మాధవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చట్టాలపై, పౌరహక్కులపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగిఉండాలని, కుల మతాలకు అతీతంగా ప్రజలందరూ కలిసిమెలిసి జీవించాలని సూచించారు. దళిత కాలనీల అభివృద్ధి కొరకు ప్రభుత్వం కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ టి.మాధవితో పాటు సీనియర్ అసిస్టెంట్ రవీందర్‌రావు, గ్రామ సర్పంచ్ , పంచాయితీ సెక్రటరీ,ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పట్నాల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల మండల తక్కళ్లపల్లి గ్రామంలో మల్లన్న పట్నాలు కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులతో కలిసి అన్న ప్రసాదాలు స్వీకరించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్.అనంతరం గ్రామానికి చెందిన ముగ్గురు లబ్దిదారులకు సిఎం సహాయనిధి చెక్కులను అందజేశారు.



## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ 16వ వార్డుకి చెందిన అనుమల్ల రజిత అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.వెంట పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్,కౌన్సిలర్లు కూతురు రాజేష్,కోరే గంగమల్లు,యూత్ అధ్యక్షులు గిరి,శ్రీనివాస్, సంతోష్,సత్యం,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టేకు కర్రపై ఎమ్మెల్యే సంజయ్ ముఖ చిత్రం

జగిత్యాల,ప్రభాతవార్త :

జగిత్యాల రూరల్ మండల సంగంపెల్లి గ్రామానికి చెందిన గుగ్గిల్ల వెంకటేష్ వృత్తి రీత్యా వడ్రంగి పని చేస్తున్నాడు.తాను స్వయంగా శ్రమించి ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ చిత్రాన్ని టేకు కర్రపై వేశాడు.సోమవారం సంగంపెల్లి గ్రామ పర్యటనలో ఎమ్మెల్యే డా.సంజయ్‌ను కలిసి తాను రూపొందించిన చిత్రపటాన్ని అందించాడు.చిత్రాన్ని ప్రత్యేకంగా పరిశీలించిన ఎమ్మెల్యే వెంకటేష్‌కు అభినందనలు తెలిపారు.

## కంటి వెలుగు కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలి

### -ఎంపిపి మారు సాయిరెడ్డి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి మారు సాయిరెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని కొండ్రికర్ల గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమంను ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ఆదేశానుసారం ఎంపిపి మారు సాయిరెడ్డి ప్రారంభించారు. ఈ మేరకు ఎంపిపి మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేకంగా చొరవ తీసుకుని పేద ప్రజల సంక్షేమం దృష్టా ్య కంటి వెలుగు కార్యక్రమంను ప్రవేశపెట్టారని తెలిపారు. కాగా వైద్యాధికారులను ఘనంగా శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ భీమేష్‌రెడ్డి, వైద్యాధికారులు డా.అంజిత్‌రెడ్డి, డా.ప్రవీణ్, , సర్పంచ్ ఆకుల రాజగంగు, మాజీ ఎంపిటిసి గడ్డం నర్సయ్య, పుల్ల సత్యనారాయణగౌడ్, బిసి సెల్ మండలాధ్యక్షుడు మెండె రమేష్, జావిడి అశోక్, ఎఎన్ఎం మేదాలు, అంగన్‌వాడీలు, వైద్య బృందం, గ్రామ పంచాయితీకార్యదర్శి, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జెఎన్.సునీత వెంకట్‌కి మల్లన్న స్వామి జాతర ఆహ్వానం

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండలంలోని గుండంపల్లి గ్రామంలో వచ్చే నెల 5న జరగనున్న శ్రీ మల్లన్న స్వామి జాతర మహోత్సవానికి హాజరు కావాలని కోరుతూ పట్టణంలోని బిజెపి కార్యాలయంలో బిజెపి కోరుట్ల నియోజకవర్గ నాయకులు జెఎన్.సునీత వెంకట్‌కి యాదవ సంఘం సభ్యులు సోమవారం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షుడు గుయ్య, శ్రీశైలం మల్లేష్, యాదవ సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కేటాయింపులో అక్రిడేషన్ ఉన్నా దక్కని చోటు

ప్రభాతవార్త, ఇల్లందకుంట :

ఇల్లందకుంట మండలంలో ప్రముఖ దినపత్రికలలో పనిచేస్తూ అక్రిడేషన్ కలిగి ఉన్న ప్రతీ జర్నలిస్టుకు ఇండ్ల స్థలాలను కేటాయించాలని మండల జర్నలిస్టులు జిల్లా కలెక్టర్‌ను, మండల తహసీల్దార్‌ను ప్రాధేయపడుతున్నారు. ప్రతిరోజు పత్రికలలో వార్తలు వ్రాస్తూ వారి వారి పత్రికలకు కట్టుబడి పనిచేస్తున్న నిజమైన అర్హులను ప్రక్కన పెట్టడం చాలా బాధాకరమని, ఇక్కడ కొంత మంది యూనియన్ ముసుగులో రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని వాపోయారు. కనీసం వారి వార్తలు పేపర్లో రానివారు కూడా రాజకీయం చేయడం మరీ విడ్డూరంగా ఉందన్నారు. ఇకనైనా వారు చిల్లర రాజకీయాలు మాని పవిత్రమైన జర్నలిజానికి మచ్చ కలిగేలా వ్యవహరించకూడదని కోరుతున్నారు. అలాగే జిల్లా కలెక్టర్, అధికారులు యూనియన్ నాయకుల మాటలను గుడ్డిగా నమ్మకుండా అక్రిడేషన్ కలిగి ఉన్న ప్రతీ జర్నలిస్టుకు ఇండ్ల స్థలాలు వచ్చేలా కృషి చేయాలని ప్రాధేయపడుతున్నారు.

# మహాత్మా గాంధీకి ఘనంగా నివాళులు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి డివిజన్ కేంద్రంతో పాటు మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లో గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని ప్రజాప్రతినిధులు, అధికారులు గాంధీ విగ్రహానికి, చిత్రపటానికి సోమవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలోని ఖాదీ బండార్‌లోని గాంధీ విగ్రహానికి బిఆర్ఎస్(టిఆర్ఎస్) పట్టణాధ్యక్షుడు, మున్సిపల్ వైస్‌చైర్మెన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే పట్టణంలోని గాంధీ విగ్రహానికి స్నేహాలయ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు కోట కిరణ్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సత్యం, అహింసలను తన ఆయుధాలుగా చేసుకుని శాంతియుత పద్దతిలో పోరాటం చేసిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. అహింసా వాదంతో ఎంతి కఠిన లక్ష్యాన్ని అయినా చేధించవచ్చని నిరూపించిన యోధుడని, వలసదారుల చెర నుంచి భారతావానికి విముక్తి కల్పించిన గొప్ప నాయకుడని తెలిపారు. ప్రపంచానికి నూతన పోరాట పటిమను నేర్పించిన వ్యక్తిగా



స్వాతంత్ర్యం అనంతరం ఎలాంటి పదవులు ఆశించని వ్యక్తిగా చరిత్రలో నిలిచారని అలాంటి మహాత్మా గాంధీని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో బిఆర్ఎస్ నాయకులు మార్గం గంగాధర్, జావిద్, పుప్పాల నర్సయ్య, ఒజ్జల శ్రీనివాస్, ఆకుల ప్రవీణ్, స్నేహాలయ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు కోట వాసు, ఎలగందుల వేణు, నవీన్ పుల్లూరి, ప్రసాద్, గోపి, మారుతి, అనంతుల రమేష్, పవన్, శ్రీధర్, శ్రీనివాస్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

**మండలంలో...**

మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని మండలంలోని పలు గ్రామాల్లో గాంధీ విగ్రహానికి ప్రజాప్రతినిధులు, యూత్‌లు, ఆయా సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి సోమవారం ఘన నివాళులర్పించారు. అనంతరం గాంధీ చేసిన సేవలను కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, యూత్ సభ్యులు, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నంలో...**

మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో గాంధీ విగ్రహానికి ప్రజాప్రతినిధులు, యూత్‌లు, ఆయా సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి సోమవారం ఘన నివాళులర్పించారు. అనంతరం గాంధీ చేసిన సేవలను కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, యూత్ సభ్యులు, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

**మల్లాపూర్‌లో...**

మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో గాంధీ విగ్రహానికి ప్రజాప్రతినిధులు, యూత్‌లు, ఆయా సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి సోమవారం ఘన నివాళులర్పించారు. అనంతరం గాంధీ చేసిన సేవలను కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, యూత్ సభ్యులు, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# వంతెన నిర్మాణానికి భూమి పూజ



**హాజీపూర్, ప్రభాతవార్త:**
కొలంగూడ గిరిజన గుడెం తండా ప్రజల చిరకాల వాంఛ అయిన వంతెన నిర్మాణం, రోడ్డు నిర్మాణంకు పూర్తి బాధ్యతను తీసుకుంటానని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలంలోని పెద్దంపేట గ్రామం నుంచి కొల్లంగూడ గుడెం తండాకు వాగు దాటి వెళ్లేందుకు సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ నుండి ఇటీవల 65లక్షల రూపాయలు నిధులు మంజూరు కాగా సోమవారం ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు స్థానిక నాయకులతో కలిసి వాగుపై వంతెన నిర్మాణానికి భూమి పూజ చేసి శిలా పలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు సాంప్రదాయ పరంగా గిరిజన గూడెం తండా వాసులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాహ్య ప్రపంచానికి దూరంగా ఉండే గిరిజన తండా ప్రజల కోసం వంతెన నిర్మాణం చేపట్టడం జరిగిందని దానితో పాటు రైతాంగానికి కూడా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కొలంగూడ ప్రజల దశాబ్దాల కళ త్వరలోనే సాకారమవుతుందన్నారు. గూడెం లిఫ్ట్ చెడిపోతే 10కోట్ల 47లక్షల రూపాయలను ప్రభుత్వంచే మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇతర ప్రాజెక్టుల దగ్గర నుంచి మోటరు పంపు ఆన్ చేయడం జరిగిందన్నారు. కానీ ఐదు రోజుల నీటి సరఫరా జరిగిన తర్వాత మళ్లీ మోటరు పంపు చెడిపోవడంతో ప్రతిపక్షాల నాయకులు రాద్ధాంతం చేస్తూ ధర్నాలు, రాస్తారోకోలు చేయడం సరికాదన్నారు. త్వరలోనే గూడెం లిఫ్టు రెండో మోటర్ పంపు ఆన్ చేస్తామన్నారు. ప్రత్యేకంగా హాజీపూర్ మండలంలో 83కోట్ల 50లక్షల రూపాయలతో కొత్తగా లిఫ్ట్ మంజూరు చేయడం జరిగిందన్నారు. హాజీపూర్, లక్షెట్టిపేట, దండేపల్లి మండలలో వ్యవసాయ భూములను సస్యశ్యామలం ఉంచేందుకు ప్రతీ గుంటకు నీరు వచ్చేలా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా వంతెన నిర్మాణానికి కృషి చేసినందుకు కొలంగూడ తండా వాసులతో పాటు పెద్దంపేట గ్రామ రైతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మందపల్లి స్వర్ణలత శ్రీనివాస్, ఐటిడిఎ డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శబ్యాజ్ అహ్మద్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సాయి కృష్ణ, స్థానిక సర్పంచ్ పొట్టాల సుమలత శ్రీశైలం గౌడ్, వైస్ ఎంపీపీ బేతు రమాదేవి-రవి, ఎంపీపీటీసీ జాడి వెంకటేష్, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ పుస్కూర్ శ్రీనివాస్ రావు, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మొగిలి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మాధవవరపు జీవన్ రావు, యూత్ అధ్యక్షులు దొమ్మటి బాపు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ పల్లె భూమేష్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సాగి వెంకటేశ్వర్ రావు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గొల్ల శ్రీనివాస్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ కోటే సత్తయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని ముందస్తుగా సాధించడం హర్షనీయం



**నస్పూర్, ప్రభాతవార్త:**
ఆర్కే6 గని వార్షిక నిర్దేశిత వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని 63 రోజులు ముందస్తుగా సాధించడం హర్షనీయమని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి అన్నారు. సోమవారం గని ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అన్ని స్థాయిల ఉద్యోగుల సమిష్టి కృషితో పని చేస్తే ఇలాంటి ఫలితాలే వస్తాయని, ఆర్కే6 గని నిర్దేశిత వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని సంగరేణిలోనే అన్ని గనుల కంటే ముందస్తుగా సాధించిన గనిగా చరిత్ర సృష్టించిందని అన్నారు. ఈ సందర్భంగా జియం గని ఉద్యోగులు, అదికారుల, కార్మిక సంఘాల నాయకులను ప్రత్యేకంగా అభినందించారు. ఇదే ఒరవడిని భవిష్యత్తులో కూడా కొనసాగించాలని, ఉద్యోగులు ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటు రక్షణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, శ్రీరాంపూర్‌ను ప్రమాద రహిత ఏరియాగా నిలపడానికి ప్రతి ఒక్క ఉద్యోగి కృషి చేయాలని జియం సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందుతున్న శ్రీరాంపూర్ ఏరియా సేఫ్టి ఆఫీసర్ గోసిక మల్లేష్‌ను జియం, ఆర్కే6 గని అధికారులు, ఉద్యోగులు, టిబిజికెఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఆర్కే6 గని ఉద్యోగులు తలసేమియా వ్యాధితో బాధపడుతున్న సయ్యాది గౌసియాకు 50వేల రూపాయాల ఆర్థిక సమాయం అందించి తాము ఉత్పత్తితో పాటు సమాజ సేవలో కూడా ముందు వరుసలో ఉంటామని నిరూపించుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఏరియా ఉపాధ్యక్షుడు సురేందర్ రెడ్డి, ఏరియా సేఫ్టి ఆఫీసర్ గోసిక మల్లేష్, ఆర్కే 5,6 గ్రూప్ ఏజెంట్ ఏవి రెడ్డి, గని మేనేజర్ ఈ. తిరుపతి, సేఫ్టి ఆఫీసర్ రాం నర్సయ్య, డిప్యూటి మేనేజర్ మర్రి కొమురయ్య, పిట్ ఇంజనీర్ శ్యాం కుమార్, ఇంజనీర్ మహేష్, సంక్షేమాధికారి ఎస్‌పి వర్మ, గని పిట్ సెక్రటరీ చిలుముల రాయమల్లు, టిబిజికెఎస్ నాయకులు పెట్టెం లక్ష్మణ్, వెంగళ కుమారస్వామి, పోశెట్టి గని ఉద్యోగులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ పైపులకు తూట్లు



**దండేపల్లి రూరల్, ప్రభాతవార్త:**
ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకానికి తూట్లు పడుతున్నాయి. ఇంటింటికి మంచినీరు అందించే పథకం నీరుగారుతోంది. నాసిరకమైన పనులతో పైపులైన్లు ఎక్కడికక్కడ లీకేజీల పాలవుతున్నాయని దండేపల్లి మండల కేంద్రానికి చెందిన ధికొండ లచ్చయ్య సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. మంచిర్యాల జిల్లా దండేపల్లి మండల కేంద్రంలో ఇంటింటికి భగీరథ పథకం ద్వారా తాగునీరు అందించేందుకు వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేశారు. అందులో 120 కె ఎల్ వాటర్ ట్యాంకు నుంచి పరిధిలో భగీరథ కనెక్షన్లు ఉన్న ఇండ్లను ఇప్పటి వరకు నీళ్లు రాలేదని ఈ సమస్యను ఎన్నిసార్లు అదికారుల దృష్టికి తీసుకువెళ్లిన పత్రికల్లో వార్తలు వచ్చిన ఇప్పటి వరకు సమస్య పరిష్కరం కాలేదని దికొండ లచ్చయ్య ఆవేదన వ్యక్తం చేశారు. దీనిలో భాగంగా సోమవారం ప్రజా ఫిర్యాదుల విభాగం(జిల్లా అధికారి) దండేపల్లిలో ఫిర్యాదు చేసినట్లు లచ్చయ్య తెలిపారు. ఇకనైన సంబంధిత అధికారులు తాగు నారు అందించేలా చర్యలు చేపడతారా ? లేదా? వేచి చూడాల్సిందే?

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం



**మంచిర్యాల, ప్రభాతవార్త:**
ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ భారతి హోళి కేరి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జన్నారం మండలం కవ్వాల్ గ్రామానికి చెందిన జునుగురి భారతి తాను గ్రామ శివారులోని భూమిలో కాసుదారులుగా 1991 నుండి కొనసాగుతుందని ఇట్టి భూమికి వేరొకరికి పట్టా పాసు పుస్తకం జారీ చేశారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భీమారం మండల కేంద్రానికి చెందిన గాలిపెల్లి లత తనకు భీమారం శివారులో భూమి ఉండి పట్టాదారు పాసు పుస్తకం కలిగి ఉన్నానని, తన భూమిలోకి అక్రమంగా చొరబడి కబ్జాకు పాల్పడి తనను వేధిస్తున్న వారిపై చర్యలు తీసుకోని తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అంద జేశారు. జన్నారం మండలం కవ్వాల్‌గ్రామానికి చెందిన జునుగురి దుర్గయ్య, జునుగురి శంకర్, జాడ్ రెడ్డి, జాడి శివలింగు తాము దాదాపు 17 మంది రైతులము కవ్వాల్ శివారులోని భూమిలో 1975లో డిక్రీ పొంది అప్పటి కాస్తుదారులుగా ఉన్నామని, ఈ విషయమై పరిశీలించి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ ఛైర్మన్ సింహాసనం ఎవరి చెంత చేరునో

**-ముగిసిన లక్షెట్టిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పదవీ కాలం**
**-కొత్త ఛైర్మన్ ఏర్పాటుకై ఎవరికి వారు పైరవీలు**
**-ఆశావాహులు ఐదుగురు**



**లక్షెట్టిపేట, ప్రభాతవార్త:**
లక్షెట్టిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి కాలం గత డిసెంబర్ నెల 18వ తారీఖుతో ముగిసిపోయింది. దండేపల్లి, లక్షెట్టిపేట మండలాలను కలుపుకోని లక్షెట్టిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పాటు అయినప్పటికి 53సంవత్సరాలు అవుతుంది. ఇక్కడ మార్కెట్ కమిటీలు 1969వ సంవత్సరం నుండి కొనసాగుతున్నది. ఇప్పటి వరకు సుమారుగా ఏడుగురు ఛైర్మన్‌లు ఈ పీఠం ఎక్కి పదవి కాలం ముగించుకున్నారు. చివరిగా మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా కేతిరెడ్డి సంధ్యారాణి పీఠం ఎక్కి తన పదవీకాలం పూర్తి చేసుకుంది. ఈసారి సింహాసనం ఎస్సి జనరల్‌కు కేటాయించడంతో కొత్త ఛైర్మన్ ఎవరనేది ప్రశ్నాత్మకంగా మారింది. రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి ఎవరికి ఇవ్వాలన్న గుసగుస వినిపిస్తుంది. ఈ పీఠం కోసం దండేపల్లి లక్షెట్టిపేట మండలాల నుండి ఆశావాహులు భారీగానే పైరవీలు సాగిస్తున్నారు. పీఠం ఎవరు ఎక్కాలన్న అది మొత్తం మంచిర్యాల శాసనసభ్యుడు నడిపెల్లి దివాకర్ రావు నామినేటెడ్ చేసి పురును ప్రభుత్వంకు పంపిచాల్సి ఉంటుంది. ప్రస్తుతం అందుకోసం రెండు మండాలాల ముఖ్య నాయకులు ఛైర్మన్ నియామకం కోసం కసరత్తు మొదలుపెట్టారు.

**-ఆశావాహులు వీరే**

లక్షెట్టిపేట మార్కెట్ కమిటీ ఏర్పాటు నుండి ఇప్పటివరకు ఈ సీటు మన మండలం వాసులే ఎక్కువగా కైవసం చేసుకునానఁ్రఉ. దండేపల్లి నుండి ముత్తె రాజ మల్లయ్య, కొత్త సత్తయ్య, మినహా లక్షెట్టిపేటకు చెందిన నల్మాస్ కాంతయ్య, చెల్లా నాగభూషణం, గుండ బుచ్చన్న, బియ్యాల తిరుపతి, కేతిరెడ్డి సంధ్యారాణిలకు మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవీ దక్కింది. ఈ సారి దండేపల్లి మండలానికి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నప్పటికి ఛైర్మన్ పదవీ ఎస్సికి కేటాయించడంతో మరోసిరి అదృష్టం లక్షెట్టిపేటకు చెందిన నాయకునికి దక్కేటట్టు ఉందని గుసగుసలు వినిస్తున్నాయి. లక్షెట్టిపేటకు చెందిన సీనియర్ నాయకుడు ఉద్యమకారుడు, ఎమ్మెల్యే దివాకర్ రావు చాలా సన్నిహితుడు, దళితుల కోసం అహర్నిశలు ముందుండి నడిపించే దొంత నర్సయ్యకి పీఠం దక్కబోతుందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. నర్సయ్యతో పాటు లక్షెట్టిపేట మున్సిపాలిటీకి చెందిన తోగారి కాంతయ్య, గుళ్లకోటకు చెందిన ఆవునూరి సత్తయ్య కూడా పోటీ పడుతున్నట్లు సమాచారం. అదే విధంగా దండేపల్లి నుండి మాజీ ఎంపీపీ భర్త గొల్ల రాజమల్లు, కన్నెపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ సైతం పీఠం ఎక్కాలన్న కోరికతో తనదైన శైలిలో పైరవి మొదలుపెట్టారు.

# జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి



**రామకృష్ణాపూర్, ప్రభాతవార్త:**
జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా సోమవారం రోజున రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియం వద్ద గల మమాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన రాజకీయ పార్టీల నేతలు. ఈ సందర్భంగా రామకృష్ణాపూర్ పట్టణంలోని అన్ని పార్టీల నాయకులు రామకృష్ణాపూర్ మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ ఎర్రం విద్యాసాగర్ రెడ్డి, కౌన్సిలర్లు పోగుల మల్లయ్య, జాడి శ్రీనివాస్, రెవెల్లి ఓదెలు, గడ్డం సంపత్, కో ఆప్షన్ సభ్యులు యాకుబ్ ఆలీ సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య, గోపు రాజం, పల్లె రాజు, రాంబాబు, వైశ్య సంఘం నాయకులు ఎల్లంకి సత్తయ్య, భామయ్య, కటకం నాగరాజు పూలమాలలు వేసి ఘనంగా వివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు యాట్లాడుతూ మహాత్మాగాంధీ కృషి వల్ల స్వాతంత్రం సిద్ధించిందని అహింసా సత్యాగ్రహం ఆయుధాలు స్వాతంత్ర్య పోరాటం చేశారని దురదృష్టవశాత్తు గాడ్సే చేతిలో చనిపోయారని ఆయన మృతికి సంతాపంగా అమరుల దినోత్సవం జరుపుకుంటున్నం అని గుర్తు చేశారు.

# కంటి వెలుగు శిబిరాలకు వచ్చిన వృద్ధులకు కేటీఆర్ ఆత్మీయ పలకరింపు

- దృష్టి లోపాలను దూరం చేసేందుకే కంటి వెలుగు
- మేడ్ ఇన్ తెలంగాణ కళ్లద్దాలు అందజేస్తున్నాం
- 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి
- కంటి వెలుగు శిబిరం సందర్శనలో మంత్రి కేటీఆర్



**సిరిసిల్ల బ్యూరో, జనవరి 30, ప్రభాతవార్త:** కంటి చూపు ఎట్లుంది పెద్దవ్వా...పరీక్షలు చేసుకున్నావా అంటూ మంత్రి కెటిఆర్ కంటి పరీక్షల కోసం శిబిరాలకు వచ్చిన వృద్ధులతో ఆత్మీయంగా పలకరించారు. దూరం, దగ్గరి చూపు సమస్యలతో బాధపడుతున్న వారికి కంటి వెలుగు శిబిరాల్లో ఉచితంగా ఇస్తున్న కళ్లద్దాలు మన తెలంగాణ లోనే తయారయ్యాయని వారికి చెప్పారు. వీర్నపల్లి క్లస్టర్ రైతు వేదికలో కంటి వెలుగు శిబిరాన్ని మంత్రి కెటిఆర్ సోమవారం సందర్శించారు. కంటి వెలుగు కార్యక్రమం ఎలా ఉందని లబ్ధిదారులను, స్పందన ఎలా ఉందంటూ వైద్య సిబ్బందిని కెటిఆర్ అడిగి తెలుసుకున్నారు. వృద్ధులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ దృష్టి లోపాలను దూరం చేసేందుకు కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. కంటి వెలుగు శిబిరాలను 18 ఏండ్లు నిండిన వారందరు కంటి పరీక్షలు చేయించుకుని కంటి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేస్తూ కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయలన్నారు.



**దళిత బంధు పథకంకు మీరే బ్రాండ్ అంబాసిడర్‌లుగా వ్యవహరించాలి మిర్చి చాల టెస్టిగా ఉంది...:** వీర్నపల్లి మండలం రంగంపేటకు చెందిన కుమ్మరి దేవయ్య దళితబంధు పథకంలో బాగంగా రంగంపేటలో ఏర్పాటు చేసుకున్న శబరి టిఫిన్ సెంటర్, మెస్‌ను మంత్రి కెటిఆర్ సందర్శించారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్‌లో కలిసి మిర్చిలను తిన్నారు. మిర్చిలు బాగా టెస్ట్‌గా ఉన్నాయని మెచ్చుకున్నారు. పథకం లబ్ధిదారులతో మాట్లాడుతూ బాగోగులను అడిగి తెలుసుకున్నారు. హోటల్‌కు వస్తున్న గిరాకి, లెక్కల నిర్వహణ బాధ్యతలు ఎవరు చూసుకుంటారంటూ లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. దళితబంధు పథకం కింద పెట్టిన శబరి టిఫిన్ సెంటర్ చక్కగా నిర్వహిస్తూ ఇతరులకు స్ఫూర్తిగా నిలువాలని పిలుపునిచ్చారు. మీరే ప్రచార కర్తలుగా ఉంటూ గొప్పతనాన్ని అందరికి తెలియజేయాలని మంత్రి తెలిపారు. అర్హులందరికి దశలవారిగా దళిత బంధు పథకాన్ని వర్తింపజేస్తామని మంత్రి తెలిపారు.

# మంత్రి కొప్పుల ఈశ్వర్ బాధ్యత వహించాలి

- రోళ్లవాగు,అరగుండాల ప్రాజెక్టు తెగిపోవడానికి
- మంత్రి భాధ్యతారాహిత్యమే కారణం
- రైతులకు రూ.20 వేలు పరిహారం,మత్స్యకార కుటుంబాలకు
- ఒక్కొక్కరికి రూ.1 లక్ష చొప్పున అందించాలి
- రైతులు ఆందోళనలో ఉంటే ఏం సాధించారని
- ఆత్మీయ సమ్మేళనాలు అని నిలదీత - పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



**బీర్‌పూర్,ప్రభాతవార్త :** రోళ్లవాగు,అరగుండాల ప్రాజెక్టు తెగిపోవడానికి మంత్రి కొప్పుల ఈశ్వర్ భాధ్యతారాహిత్యమే కారణమని,దీనికి బాధ్యత ఆయనే వహించాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని రోళ్లవాగు ప్రాజెక్టును స్థానిక రైతులు,కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించారు.తూమును పరిశీలించారు.ప్రాజెక్టులో ఎన్ని ఫీట్ల మేర నీరు ఉంటుంది,ఏ మేరకు నీరు నిల్వ చేస్తే చర్లపల్లికి నీళ్ల ఇచ్చే అవకాశం ఉంటుందని డిఈఈ చక్రు నాయక్‌ను అడిగి తెలుసుకున్నారు.తూముకు తాత్కాలికంగా గేటు ఏర్పాటు చేయాలని సూచించారు.అనంతరం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.రోళ్లవాగు ప్రాజెక్టును కాంగ్రెస్ పాలనలో రాజుల చెరువును 0.25 టీఎంసి ఎస్ఆర్ఎస్పీ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా రూపొందించామని గుర్తు చేశారు.బీర్‌పూర్,ధర్మపురి మండలాల్లో 15 వేల ఎకరాలకు సాగునీరు అందించామని జీవన్‌రెడ్డి అన్నారు.రోళ్లవాగు ఆధునీకరణ పేరుతో రూ.60 కోట్లతో చేపట్టిన ప్రాజెక్టును మంత్రి బాధ్యతారాహిత్యంతో 5 ఏళ్లు గుడుస్తున్న పూర్తికాకపోవడంతో అంచనా వ్యయం రూ.130 కోట్లకు పెంచారని అన్నారు.వ్యవసాయానికి పెద్దపీఠ వేస్తున్నామని చెప్పుకునే మంత్రులు,రైతులు,మత్స్యకారులకు నష్ట పరిహారం అందించాలన్నారు.ఏడాది పొడువునా సాగునీరు అందించే సహజ సిద్దంగా ఏర్పడిన బుగ్గ చెరువును కనుమరుగు చేశారని ధ్వజమెత్తారు.ప్రాజెక్టు సకాలంలో పూర్తి కాకపోవడంతో ప్రాజెక్టు తెగిపోయిందన్నారు.కోట్లాది రూపాయల మత్స్య సంపద కొట్టుకుపోయి మత్స్యకారులు ఉపాధి కోల్పోయారని,రైతులు పొలాల్లో ఇసుక మేటలు వేసాయని,భూములు బీడుబారాయని,ప్రాజెక్టు పనులను పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత మంత్రికి లేదా అని ప్రశ్నించారు.రైతులకు జరిగిన నష్టాన్ని పూడ్చేందుకు మంత్రి కొప్పుల ఈశ్వర్ బాధ్యత వహించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు.క్రాప్ హాలీడే ప్రకటించి,సాగుచేయని భూముల రైతులకు ఎకరానికి రూ.20 వేలు,ఒక్కో మత్స్యకార కుటుంబానికి రూ.1 లక్ష పరిహారం అందజేయాలని అన్నారు.కంటి వెలుగు శిబిరంలో పరీక్షలు చేసుకొని చూడండి,కాంగ్రెస్ పాలనలో ఏం అభివృద్ధి జరిగిందో కనిపిస్తుంది అన్నారు.ప్రజాప్రతినిధిగా నా వంతు బాధ్యతగా రైతుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు రైతులతో కలిసి ధర్నా చేపట్టామని అన్నారు.మంత్రి జిల్లా పరిషత్ సమావేశం జనవరి 15 అని చెప్పిన నీరు ఇవ్వకపోవడంతో రైతులు రోడ్డెక్కితే,అధికారుల్లో చలనం వచ్చిందన్నారు.తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఎన్ని ఎత్తిపోతలు ఏర్పాటు చేశారో చెప్పాలన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో నిర్మించిన ప్రాజెక్టు నిర్వహణను సైతం పట్టించుకోవడం లేదని విమర్శించారు.రోళ్లవాగు ప్రాజెక్టులో 224 పీట్లమేర నీరు నిల్వ ఉంటేనే చర్లపల్లికి నీరు అందే అవకాశం ఉందన్నారు.ఆన్ అండ్ ఆఫ్ విధానంలో రోళ్లవాగు ప్రాజెక్టును మినహాయింపు ఇవ్వాలని,ఈ మేరకు సీఈకి లేఖ రాస్తామన్నారు.అరగుండాల ప్రాజెక్టు కింద 2 వేల ఎకరాలు,ఎత్తిపోతల కింద మరో 2 వేల ఎకరాలు సాగు నిలిచిపోయాయని,రైతులు సాగుకు నీరందక ఆందోళన చెందుతుంటే ఏం సాధించారని ఆత్మీయ సమ్మేళనాలు చేసుకుంటున్నారని ఎమ్మెల్సీ మండిపడ్డారు.మరో నెల రోజుల ముందు ప్రాజెక్టు పనులు ప్రారంభించి ఉంటే సాగు నీరు అందేదని,రోళ్లవాగు పనులు నాణ్యతగా చేపట్టాలని సూచించారు.అరగుండాల ప్రాజెక్టు పునర్నిర్మాణానికి నిధులు కేటాయించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సామాన్యులపై భారం వేస్తూ ఏసిడి చార్జీలు వేయడాన్ని నిరసిస్తూ వ్యవసాయానికి నిర్దిష్టమైన సమయంలో కరెంటు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 31న జగిత్యాల జిల్లా కేంద్రంలో చేపట్టే ధర్నాకు రైతులు,విద్యుత్ వినియోగదారులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీర్‌పూర్ ఎంపిపి మసత్తి రమేష్,జెడ్పిటిసి పాత రమేష్,వైస్ ఎంపిపి బలుమూరి లక్ష్మణరావు,కాంగ్రెస్ మండలాధ్యక్షుడు చేరువురి సుభాష్,ఎంపిటిసిలు రంగు లక్ష్మణ్,ఆదెపు మల్లేశ్వరి తిరుపతి,సింగిల్ విండో చైర్మన్ నవీన్ రావు,జితేందర్,జోగి రెడ్డి,తోట శ్రీనివాస్,బర్రె రాజన్న,బదినేపల్లి శంకర్,అఖిల్,అభిలాష్ పాల్గొన్నారు.

## డిసిపిని కలిసిన సింగరేణి ఆర్జీ I జిఎం



**గోదావరిఖని, ప్రభాతవార్త:** పెద్దపల్లి డిసిపిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వైభవ్ గైక్వాడ్‌ను సింగరేణి ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ బంగ్లాస్ ఏరియాలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సత్కరించి, వారికి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా రామగుండం ఏరియాలో విస్తరించున్న సింగరేణి కోల్‌మైన్స్ గురించి వారికి వివరించారు. కోల్‌బెల్ట్ ఏరియాలో శాంతి భద్రతల విషయంలో సహాయ, సహకారాలు అందించాలని కోరారు. వీరితోపాటు సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి ఉన్నారు.

## జాతీయ క్రీడా రత్న పురస్కారానికి ఎంపికైన ముదాం కిషన్



**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాలకు చెందిన సింగరేణి ఉద్యోగి జాతీయ క్రీడా రత్న పురస్కారానికి ఎంపికయ్యాడు. జాతీయ స్థాయిలో క్రీడా రంగంలో ఉన్నత స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రతి ఏటా బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో అందజేసే ఈ అవార్డుకు ప్రస్తుతం కరీంనగర్‌లో నివాసం ఉంటున్న మల్యాలకు చెందిన ముదాం కిషన్ ఎంపికైనట్లు సంస్థ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ సోమవారం ప్రకటించారు. వచ్చే మార్చి 12వ తేదిన తిరుపతిలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డు అందజేస్తున్నట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు.

## రాఘవపట్నం కుల సంఘ భవన నిర్మాణాలకు

# రూ.19 లక్షలు

- ప్రొసిడింగ్స్ అందించిన మంత్రి కొప్పుల ఈశ్వర్
- ధన్యవాదాలు తెలిపిన ఆయా కుల సంఘ సభ్యులు

**గొల్లపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో రెడ్డి సంఘం భవన నిర్మాణానికి రూ.5 లక్షలు,ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి రూ.5 లక్షలు,గౌడ సంఘం భవన నిర్మాణానికి రూ.4 లక్షలు,పద్మశాలి సంఘం భవన నిర్మాణానికి రూ.5 లక్షలు మొత్తం రూ.19 లక్షల విలువగల ప్రొసిడింగ్స్ కాపీలను ఆయా సంఘం సభ్యులకు సోమవారం కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అందించారు.భవన నిర్మాణాలకు కృషి చేసిన మంత్రికి ఆయా సంఘం సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాగం శంకరయ్య,ఉప సర్పంచ్ ఒడ్నాల అంజయ్య,మాజీ సర్పంచ్ బుర్ర తిరుపతిగౌడ్,రెడ్డి సంఘం అధ్యక్షులు పుటుకూరి సుధాకర్‌రెడ్డి,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఇండ్ల లచ్చయ్య,గౌడ సంఘం అధ్యక్షులు బుర్ర భీమయ్య,పద్మశాలి సంఘం అధ్యక్షులు వెంగలదాస్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి గిరిజన ఉద్యోగులు ఉన్నత స్థానాలను అధిరోహించాలి

- సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్
- యైటింక్లయిన్‌కాలనీ సంఘం సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం
- సమావేశంలో పలు తీర్మానాలు



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణిలో పని చేస్తున్న గిరిజన ఉద్యోగులు సంస్థలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని, సంస్థలో పని చేస్తున్న గిరిజన ఉద్యోగుల సంక్షేమానికి సంఘం ఎంతగానో కృషి చేస్తుందని సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ బదావత్ శంకర్ నాయక్ ఆకాంక్షించారు. యైటింక్లయిన్‌కాలనీలోని సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆదివారం రాత్రి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ బదావత్ శంకర్ నాయక్ అధ్యక్షతన జరిగింది. ముందుగా కాలనీలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అక్కడి నుంచి ర్యాలీగా బయలు దేరి అసోసియేషన్ ఆఫీస్‌కు చేరుకొని అంబేద్కర్, కొమురం భీమ్, సంత్ సేవాలాల్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించి అనంతరం సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బదావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ 665 బదిలీ వర్కర్ల ఉద్యోగాల సాధన కోసం ట్రైబల్ మినిస్టర్, గిరిజన ఎంపీ, ఎమ్మెల్యేలను, సింగరేణి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీధర్‌ను, డైరెక్టర్లను తెలంగాణలో ఉన్నటువంటి గిరిజన బ్యూరో క్రాట్స్ అందరి సహకారంతో ఉద్యోగాలు భర్తీ చేయించామని అన్నారు. అలాగే పిడిఎఫ్‌లో మిగిలి ఉన్న పోస్టులను కూడా భర్తీ చేయించామని, 665 పోస్టులలో మెడికల్, రిజెగ్నేషన్, వివిధ కారణాల వల్ల మిగిలి ఉన్న పోస్టులను కూడా భర్తీ చేయిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 33ని 6శాతం నుంచి 10శాతం రిజర్వేషన్‌కు సింగరేణిలో జీవో రిలీజ్ అయిన వెంటనే అమలు చేసే విధంగా నేషనల్ కమిషనర్, సింగరేణి సిఅండ్‌ఎండితో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయించి యాజమాన్యాన్ని ఒప్పించి సింగరేణిలో కూడా 10శాతం రిజర్వేషన్‌ను అన్ని డిపార్ట్‌మెంట్‌ల కంటే ముందుగా గిరిజన ఉద్యోగులకు రూల్ ఆఫ్ రిజర్వేషన్లు 6శాతంకు బదులుగా 10శాతం ఇచ్చేటట్లు ఒప్పించడం జరిగిందని చెప్పారు. రోస్టర్ రిజిస్టర్స్ ఇంటర్నల్, ఎక్స్‌టర్నల్ రెండు కలిపి ఒకటే రోస్టర్ రిజిస్టర్ మెయిన్‌టెయిన్ చేయడం మూలంగా ఆ సైకిల్‌లో వచ్చిన పోస్ట్ ఇంటర్నల్‌లో ఉందా, ఎక్స్‌టర్నల్‌లో ఉందా తెలుసుకోవడం ఇబ్బందిగా ఉన్నందున ఇంటర్నల్, ఎక్స్‌టర్నల్ సపరేట్ రోస్టర్ రిజిస్టర్ ఏర్పాటు చేయాలని కోరగా, ఈ విషయం డైరెక్టర్ పా చంద్రశేఖర్ రావు ఒప్పుకొని సపరేట్‌గా రోస్టర్ రిజిస్టర్స్‌ను మెయిన్‌టెయిన్ చేయాలని జిఎంలకు ఆదేశాలు ఇవ్వారని తెలిపారు. నేషనల్ కమీషన్ మెంబర్ అనంత నాయక్ వచ్చిన సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన రివ్యూ సందర్భంగా సింగరేణిలో లైజన్ సెల్‌ను ఏర్పాటు చేస్తామని యాజమాన్యం అంగీకారం తెలిపిందని, వెంటనే ఏర్పాటు చేసి గిరిజన ఉద్యోగులకు సేవలందించాలని కోరడం జరిగిందని తెలిపారు. మెజారిటీ కమిటీ సభ్యులు ఇప్పుడున్నటువంటి సెంట్రల్ కమిటీ సభ్యులు గిరిజన ఉద్యోగులకు ఎన్నో హక్కులు సాధించి పెట్టారని, కాబట్టి కమిటీ కాలపరిమితిన మరో సంవత్సరం పొడగించాల్సిందిగా కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. రెండేళ్ల కాల పరిమితి వలన కమిటీ ఏర్పడిన తరువాత అధికారులకు కమిటీ సభ్యులకు మన వారందరికీ పరిచయం ఏర్పడే లోపే కాలపరిమితి ముగిసి కొత్త కమిటీ ఏర్పాటు అవుతుందని, దీని వల్ల ఎవరున్నా హక్కుల సాధన సమయం సరిపోవటం లేదని, రెండు సంవత్సరాల కాలపరిమితిని నాలుగు సంవత్సరాలకు పెంచుకోవడానికి సభ్యులందరూ ఒప్పుకోవడం జరిగింది. కాలపరిమితిని పెంచాలనుకుంటే 2024 ఫిబ్రవరిలో ఎన్నికలు ఏర్పాటు చేసి అప్పుడు ఏర్పడబోయే నూతన కమిటీతో నాలుగు సంవత్సరాల కాలపరిమితిని పెంచుకుంటే తమకు ఎటువంటి అభ్యంతరం లేదని తీర్మానం చేశారు. గిరిజన ఉద్యోగులు ఏరియాలో, సెంట్రల్ కమిటీ సభ్యులకు మీటింగ్స్, కార్యక్రమాలు నిర్వహించడానికి ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతున్న సందర్భంగా ప్రతీ ఒక గిరిజన ఉద్యోగి నుంచి 150 రూపాయల సంవత్సరం చందా తీసుకోవాల్సిందిగా, ప్రతీ ఒక్క గిరిజన ఉద్యోగి ఎన్‌సిడబ్ల్యుఎ నుంచి 200 రూపాయలు, అధికారుల నుంచి 500 రూపాయలను మెంబర్‌షిప్‌గా తీసుకోవాలని ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగిందని తెలిపారు. తీర్మానాలను బలపరుస్తూ 2024 సంవత్సరం ఫిబ్రవరి వరకు సెంట్రల్ కమిటీలో ఎలాంటి మార్పులు చేర్పులు ఉండవని, 2024వ సంవత్సరం వరకు ఇదే కమిటీ కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో చీఫ్ లైజనింగ్ ఆఫీసర్ వి.క్రిష్టయ్య, ఎ.భాస్కర్ రావు, బి.నాగేశ్వర రావు, డి.పంతులు, ఎం.తిరుమల రావు, సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం సెంట్రల్ కమిటీ సభ్యులు 14 మంది, 11 ఏరియాల కమిటీల నుంచి 52 మంది సభ్యులు పాల్గొన్నారు.

# పెన్షనర్లను కేంద్ర బడ్జెట్ కరుణించేనా..?

- ఆరేళ్లుగా తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ ఉద్యమాలు
- ఆదాయపు పన్ను మినహాయింపుకు పెన్షనర్ల డిమాండ్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** 2023-24 కేంద్ర బడ్జెట్ 2023 ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నందున ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పెన్షనర్లు తమను కరుణించి ఆదాయపు పన్ను నుంచి మినహాయిస్తారా...? అంటూ ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు.గత ఆరు ఏళ్లగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జగిత్యాల,కరీంనగర్,పెద్దపెల్లి,సిరిసిల్ల జిల్లాలో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు కోరుతూ ప్రధాన మంత్రికి పోస్ట్ కార్డులు పంపుతున్నారు.కలెక్టర్,ఆర్డీవో కార్యాలయాల ఎదుట ధర్నాలు చేస్తున్నారు.ప్రతి ఏటా ఫిబ్రవరి చివరి వారంలో గత ఆరేళ్లుగా తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య పిలుపు మేరకు జగిత్యాల జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా పెన్షనర్లు ఢిల్లీ వెళ్లి జంతర్ మంతర్ వద్ద ధర్నాలు చేస్తున్నారు.పెన్షనర్స్ జేఏసి కేంద్ర చైర్మన్ గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో ఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రికి,ఎంపిలకు వినతిపత్రాలు సమర్పిస్తున్నారు.ఈ సారి కూడా తమ ఆశలు వమ్ముచేస్తే మళ్లీ మార్చి మొదటి వారంలో ధర్నాలు,వినతిపత్రాలు అందజేసి,అలాగే ప్రధాన మంత్రికి పోస్ట్ కార్డులు పంపుతూ డిమాండ్ చేస్తామని అసోసియేషన్ ప్రతినిధులు జిల్లా అధ్యక్షుడు,రాష్ట్ర కార్యదర్శి హరిఅశోక్‌కుమార్,కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ప్రకాష్, కరుణ, అశోక్‌రావు, సత్యనారాయణ, తదితరులు సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ప్రకటించారు. ఆదాయపు పన్ను నుంచి పెన్షనర్లను మినహాయించాలని జిల్లా అధ్యక్షుడు అశోక్‌కుమార్ అన్నారు.ఏదైనా సర్వీస్ చేయడానికి విధులు నిర్వర్తిస్తూ పొందే ఆదాయంపై పన్ను విధింపు సబబే,కానీ రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ప్రతి నెలా ప్రభుత్వం ఇచ్చే గౌరవ భృతి పెన్షన్‌పై ఆదాయపు పన్ను విధించడం సరికాదని,ఉద్యోగులకు సైతం ఆదాయపు పన్ను పరిమితిని రూ.10 లక్షలకు పెంచాలని మాజీ టి ఉద్యోగుల జేఏసి నేతగా కేంద్రాన్ని కోరుతున్నామని.ఈ 2023-24 సంవత్సరం బడ్జెట్‌లో నైనా కేంద్రం కరుణించి పెన్షనర్లని ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు చేయ్యాలని,చేసే వరకు మా ఉద్యమాలు రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతాయన్నారు.





# ఆర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో 54 అర్జీలు రాగా, అందులో 38 రెవెన్యూ సంబంధితవి, మిగతా 16 అర్జీలు మిగిలిన శాఖలకు సంబంధించినవి వచ్చినట్లు తెలిపారు. ప్రజావాణిలో జిల్లా అధికారులు, తదితరులున్నారు.

# రాజన్న క్షేత్రం భక్తజన సంద్రం



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 6 గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడెమొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కళ్యాణాలు సత్యనారాయణ వ్రతాలులో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. పట్టణంలో రోడ్లు ఇరుకుగా ఉండడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. దాదాపు 25 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ రాజీనామా

- బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయలేదని శ్రావణి స్పష్టీకరణ
- కలెక్టర్‌కు రాజీనామా లేఖ అందించిన భోగ శ్రావణి
- రాజీనామాను ఆమోదించిన జిల్లా కలెక్టర్
- వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌కు చైర్మన్‌గా బాధ్యతలు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణి రాజీనామా జిల్లా కలెక్టర్ జి.రవి సోమవారం ఆమోదించారు.ఈనెల 25వ తేదినా జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి భోగ శ్రావణి రాజీనామా చేసి,జిల్లా కలెక్టర్ రవికి తన రాజీనామా పత్రాన్ని అందించిన విషయం తెలిసిందే.అయితే భోగ శ్రావణి రాజీనామాపై జిల్లా కలెక్టర్ రవి తుది నిర్ణయం తీసుకున్నారు.ఈ నేపథ్యంలో మరోసారి రాజీనామపై క్లారిటీ కోసం భోగ శ్రావణిని జిల్లా కలెక్టరేట్‌కు సోమవారం అధికారులు పిలిపించారు.కలెక్టర్ సమక్షంలో భోగ శ్రావణి రాజీనామా పత్రాన్ని అందజేశారు.ఈ మేరకు కలెక్టర్ రవి,భోగ శ్రావణి రాజీనామాను ఆమోదిస్తూ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌కు చైర్మన్‌గా బాధ్యతలు అప్పజెప్తూ ఉత్తర్వులు జారీ చేశారు.జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ భోగ శ్రావణి మాట్లాడుతూ చైర్‌పర్సన్ పదవిని బడా కాంట్రాక్టర్లకు ఇస్తారా..?లేక తెలంగాణ ఉద్యమకారులకు ఇస్తారో వేచి చూడాలని అన్నారు.తాను మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికే రాజీనామా చేశానని, బిఆర్ఎస్ పార్టీకి మాత్రం కాదని స్పష్టం చేశారు.జగిత్యాల బిఆర్ఎస్ ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ రాజకీయ వేధింపులు తట్టుకోలేక పదవికి రాజీనామా చేస్తున్నానంటూ భోగ శ్రావణి రిజైన్ చేసిన విషయం తెలిసిందే.కాగా మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన గోలి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పట్టణ కౌన్సిలర్ల అందరి సహకారంతో పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని పట్టణంలోని 48 వార్డులలో పట్టణ చివరిగా ఉన్న వార్డులు అభివృద్ధిలో వెనుకంజలో ఉన్నాయని వాటి అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెడతానని పేర్కొన్నారు.అంతేకాకుండా ప్రతి వార్డులో మొక్కల పెంపకంతో పాటు రోడ్లు డ్రైనేజీలు నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం జరగకుండా ప్రత్యేక దృష్టి పెడతారని పేర్కొన్నారు.



# దోపిడీ వ్యవస్థను పారదోలే పోరాటం ఉధృతం కావాలి

**- కూర మల్లమ్మ నాలుగవ వర్ధంతి సభలో జనశక్తి నేత అమర్, విమలక్క**

**వేములవాడ, ప్రభాతవార్త :**
దోపిడీ వ్యవస్థను పారదోలే పోరాటం ఉధృతం కావాలి అని జనశక్తి నేత అమర్, విమలక్క అన్నారు. వేములవాడ పట్టణంలో కామ్రేడ్ కూర మల్లమ్మ నాలుగో వర్ధంతిని ఆమె స్వగృహంలో అమరుల స్మారక కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సభకు పోకల సాయి అధ్యక్షత వహించగా, జనశక్తి నేత అమర్, విమలక్క, ఏఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షురాలు అనసూయ, శ్రామికశక్తి రాష్ట్ర నాయకురాలు లక్ష్మిలు హాజరై, కూర మల్లమ్మ, రంగవల్లితో పాటు ఇటీవల గుండెపోటుతో మరణించిన కామ్రేడ్ నరసింహయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కూరమల్లమ్మ కేవలం వ్యక్తి కాదని, వేలాదిపోరాట తల్లుల అమరుల ప్రతిరూపమని చాటారు. నిత్యం రాజ్య నిర్బంధాన్ని ఎదుర్కొంటూ ఠాణాలు కౌన్సి లింగ్‌ల చుట్టూ తిరుగుతూ ఏనాడు తన పిల్లలు లొంగిపోవాలని ఒక్కమాట కూడా చెప్పని ధీరవనిత అని కొనియాడారు. తన చిన్న కొడుకు జైల్లో, పెద్ద కొడుకు అజ్ఞాతంలో ఉండగా మరణించిన తన భర్త కూర బాలయ్య చితికి నిప్పు పెట్టి సావిత్రిబాయి పూలేను మైమరి పించిందన్నారు. ఈ సందర్భంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోను, భారత విప్లవోద్య మంలోనూ అమరులైన వారందరికీ జోహార్లు అర్పించారు. భారతదేశంలోని విప్లవకారులంతా ఒకటైనప్పుడు అమరుల ఆశయ సాధన పూర్తి చేయగలమని ఏక కంఠంతో ప్రకటించారు. మతోన్మాదం, కులోన్మాదం చెలరేగి హిందుత్వ



ఫాసిస్టు పాలన బుసలు కొడుతున్న వేళ ప్రజాస్వామ్యం లౌకికవాద పరిరక్షణలతో పాటు, దోపిడీ వ్యవస్థను పారదోలే పోరాటం ఉధృతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిడిఎసక్షయు పూర్వ విద్యార్థి సంఘం నాయకులు కామ్రేడ్ స్వామిదాసు, యాదగిరి, అనసూయ, రాజేశ్వరి, లక్ష్మి, వెంకటలక్ష్మి, స్థానిక ప్రెస్‌క్లబ్ నాయకులు ఆర్.దేవేందర్, న్యాయవాది తిరుమల్‌గౌడ్, పోతుల రమేష్, పవన్ పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలు

**చందుర్తి, ప్రభాతవార్త :**
జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారత్ జోడో పాదయాత్ర ముగింపు సందర్భంగా జడ్పీటీసీ నాగం కుమార్‌తో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించి భారత్ జోడోయాత్ర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంకోసం మహాత్మాగాంధీ చేసిన సేవలను కొనియాడారు. రాహుల్‌గాంధీ చేపట్టిన కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 4080 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తిచేసుకున్న



సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగిందన్నారు. సుదీర్ఘమైనటువంటి పాదయాత్రలు ప్రజల యొక్క కష్టాలను వారి యొక్క బాధలను నేరుగా దగ్గరగా చూసి వాటి మీద కూడా ఒక పాంప్లెట్‌ను రిలీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ భారత సమాజాన్ని కొన్ని మతతత్వ ప్రాంతీయతత్వ శక్తులు విడదీయడానికి పన్నుతున్న కుట్రలను తిప్పికొట్టే దిశగా దేశ ప్రజలను తీసుకెళ్లేందుకు రాహుల్‌గాంధీకి ఆ భగవంతుని ఆశీస్సులతో మంచి ఆరోగ్యంగా ఉండి ఇంకా పార్టీని ముందుకు తీసుకెళ్లాలని జోడోయాత్రకు దేశంలో విశేష స్పందన లభించిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రజలు నమ్మే అవకాశం లేదని అన్నారు. రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీని దేశ ప్రజలందరూ ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేతికుంట జలపతి, డిసిసి ప్రధాన కార్యదర్శి గొట్టె ప్రభాకర్, నాయకులు పులి సత్యం, వేల్పుల దేవస్వామి, బొజ్జ మల్లేశం, దారం చంద్రం, డబ్బెటి వెంకటేశం, ఉలిసే ఆంజనేయులు, కిషన్, దారం హన్మంతరెడ్డి, ఉలిసే ప్రసాద్, దొంతుల మహేందర్‌రెడ్డి, దేవరెడ్డి, కోన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి

**- సెస్ డైరెక్టర్ పొన్నాల**

**చందుర్తి, ప్రభాతవార్త :**
గ్రామాల్లోని విద్యుత్ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషిచేస్తామని సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు అన్నారు. చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో శ్రీవెంకటేశ్వర ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను సోమవారం సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, జడ్పీటీసీ నాగం కుమార్, స్థానిక సర్పంచ్ దుమ్మ అంజయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా లోవోల్టేజీ సమస్య వలన రైతులు ఇబ్బందిపడుతున్న నేపథ్యంలో సమస్యను ఎమ్మెల్యే రమేష్‌బాబు దృష్టికి తీసుకెళ్ళగా సెస్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. లోవోల్టేజ్ సమస్య పరిష్కారానికి సహకరించిన ఎమ్మెల్యే రమేష్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, నాయకులు బైరగోని రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోతరాజు నాగేశం, కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, సింగిల్విండో డైరెక్టర్లు గుడిసె రమేష్, తిప్పని అజయ్, చింతం



దేవయ్య, మార్త గంగాధర్, పోతరాజు తిరుపతి, తిప్పని నారాయణ, ఏరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రైతులు, సెస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై కేసు నమోదు





**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండలం దేవునితండా గ్రామానికి చెందిన భూక్య సూర్య కిరణ్, మునావత్ దేవేందర్ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా కేసు నమోదు చేసినట్లు చందుర్తి ఎస్ఐ రమేష్ తెలిపారు. ఇద్దరూ సొంత ట్రాక్టర్లలో ఇసుక నింపుకొని లింగంపేటలో విక్రయించేందుకు వెళ్తుండగా లింగంపేట గ్రామ శివారులో సోమవారం ఉదయం రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి డ్రైవర్లపై, ట్రాక్టర్ యజమానులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## నిరుపేద ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి పథకం వరంలాంటిది

**- ఎంపీపీ పడగల మానస, జడ్పీటీసీ మంజుల**



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
నిరుపేద ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి పథకం వరంలాంటిదని ఎంపీపీ పడగల మానస, జడ్పీటీసీ మంజుల అన్నారు. తంగళపల్లి మండలం మండేపల్లి, కస్బేకట్కూర్, ఓబులాపూర్ గ్రామాల్లో 68 మంది లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదింటికి పెద్ద కొడుకులా తల్లిదండ్రులకు ఆడబిడ్డల వివాహం భారం కాకూడదనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాల ద్వారా లక్షా నూట పదహారు రూపాయలు అందిస్తూ అండగా నిలుస్తున్నారన్నారు. చెక్కుల మంజూరు పట్ల సీఎం కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల సింగిల్విండో చైర్మన్ బండి దేవదాస్‌గౌడ్, జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు పూర్మాణి రామలింగారెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వల్లకొండ వేణుగోపాలరావు, బీఆర్ఎస్ సీనియర్ నేత పడిగెల రాజు, మోర నిర్మల, సర్పంచులు గనప శివజ్యోతి, నందగిరి నర్సయ్య, ఎంపీటీసీ బుస్స స్వప్న, మదన్‌రెడ్డి, లింగం, గుర్రం కిషన్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ వర్ధంతి

**వేములవాడ, ప్రభాతవార్త :**



వేములవాడ పట్టణంలో గాంధీ వర్ధంతి సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ జోడో అగ్రనేత రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర ముగింపు సందర్భంగా వారిపేరు మీద సాయిబాబా గుడిలో పూజలు చేసి తిప్పాపూర్ రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద జాతీయ జెండా ఎగురవేసినట్లు తెలిపారు. అలాగే గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని గాంధీకి నివాళులు అర్పించినట్లు పేర్కొన్నారు. రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు ఎవరికి బెదరక భారతదేశాన్ని ఐక్యత చేయుట కొరకు కాలినడకన భారతదేశం తిరిగి ఘనత చాటారన్నారు. రాహుల్‌గాంధీ ప్రధాని అయితేనే బడుగు బలహీన వర్గాలు బాగుపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో కూరగాయల కొమురయ్య, చిలుక రమేష్, చిలువేరి శ్రీనివాస్, నరేష్, మెండ రాజు, దాడి మల్లేశం, పాత సత్యలక్ష్మి, మామిడాల శ్రీకాంత్, పల్లం రాజేందర్, చిలువేరి శ్రీనివాస్, తిరుపతి, నాగుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లికి పుట్ట బంగారం

**చందుర్తి, ప్రభాతవార్త :**



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో రేణుక ఎల్లమ్మ సిద్ధోగం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎల్లమ్మ తల్లికి పుట్టబంగారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టలో పాలుపోసి పసుపు కుంకుమలతో పూజలు నిర్వ హించారు. ఆదివారం పోచమ్మ బో నాల కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం పుట్ట బంగారం, లంద కాడికి వెళ్లే కార్యక్రమం, రాత్రి బియ్యం సుంకు, కళ్యాణం ఇతర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. డప్పుచప్పుళ్ళు, బైండ్ల వారి నృత్యాలతో పండగ వాతావరణం నెలకొంది. మంగళవారం ఎల్లమ్మ బోనాల పండుగ నిర్వహించేందుకు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు కొండ లక్ష్మణ్‌గౌడ్, సర్పంచ్ న్యాత విజయ జార్జి, ఉపసర్పంచ్ కాసారపు గంగాధర్‌గౌడ్, నాయకులు బుర్ర వెంకట్‌గౌడ్, పల్లి మల్లేశంగౌడ్, రాములుగౌడ్, కొండ సత్తయ్యగౌడ్, కాశీనాథంగౌడ్, తిరుపతి, గోపి, బుర్ర రవీందర్‌గౌడ్, కాసారపు లక్ష్మీరాజం, రాములుగౌడ్, వికృతి ఎల్లయ్య, ప్రశాంత్, పల్లి రవి పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# సత్యగ్రహామే ఆయుధంగా స్వాతంత్ర్యం అందించిన గాంధీ

మంథని రూరల్ – ప్రభాతవార్త

సత్యాగ్రహామే ఆయుధంగా అహింసా మార్గంలో స్వాత ంత్ర్యసాధించిన మహానీయుడు మహాత్మాగాంధీ అని మండల కాంగ్రెస్ అద్యక్షుడు సెగ్గెం రాజేశ్ అన్నారు. సోమవారం గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని మంథని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన గాందీవర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. అనంతరం జాతీయ నాయకుల అమరవీరుల సంస్మరణ దినోత్స వం సందర్బంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ



సందర్బంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం చేసిన పోరాటాల్లో గాందీ ఎంచుకున్న మార్గం ద్వార స్వాతంత్ర్యం సిదించిందన్నారు. ప్రతి ఒక్కరు గాందేయ మార్గంలో నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఇనుముల సతీష్, సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, మున్సి పల్ కౌన్సి లర్ పెంద్రు రమ సురేశ్‌రెడ్డి, కమాన్‌పూర్ మండల అద్యక్షుడు భూపెల్లి రాజయ్య, మాజీ సర ్పంచ్‌లు చంద్రు రాజమల్లు, రాజిరెడ్డి, దొరగోర్ల శ్రీనివాస్, కుడుదుల వెంకన్న, యూత్‌కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్ల నాగరాజు, జిల్ల సోషల్‌మీడియా ఇంఛార్జీ ఆరెల్లి కిరణ్‌గౌడ్, ముస్కులు సురేందర్‌రెడ్డి, అక్కపాక సదయ్య, జగనామ సడవలి, గణేష్, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యామహోత్సవ 116 వసంతాల వేడుకను విజయవంతం చేయండి

మంథని – ప్రభాతవార్త

మంథని విద్యానేపథ్యంలో 116 వసంతాల విద్యామహోత్స వ అపూర్వ కార్యక్రమాన్ని విద్యావంతులు విజయవంతం చేయాలని మంథని విద్యార్థియువత అధ్యక్షుడు కొండేల మారుతి కోరారు. సోమవారం మంథనిలో 1904లో వ్యవస్థాపితమైన హైస్కూల్ ప్రాంగణంలో ఆయన 116 వసంతాల విద్యామహోత్స వ ఫ్లెక్సీని అవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మంథని ప్రాంతలో విద్యను అభ్యసించిన వారితో అదేవిధంగా వారికి విద్యభోధించిన వారితో కలసి మార్చి 26న విద్యామహోత్స వ కార్యక్రమాన్ని రూపకల్పన చేయటం జరుగుతుందన్నారు. దీనికోసం పూర్వవిద్యార్థులు అధ్యాపకులు, ప్రిన్స్ పాల్స్ స్పందించి వారి అభిప్రాయాలను తెలుపాలని ఆయన కోరారు. అదేవిధంగా 116 వసంతాలను పురస్కరించుకుని అవిష్కరించే విశేషసంచికలో ప్రచురితమైయే ్యలా ఆనాటి విద్యారంగ ఇతివృత్తంగా రచనలను పంపించాలని ఆయన



కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు తనుగుల విజయ్‌కుమార్, రామడుగు మారుతి, చందుపట్ల సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, యండి షరీఫోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌జోడో యాత్ర ముగింపులో పాల్గొన్న ఏఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు

మంథని – ప్రభాతవార్త

కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు కాంగ్రెస్ అధినేత రాహూల్‌గాంధీ చేపట్టిన బారత్ జోడో యాత్ర ముగింపు కార్యక్రమం సోమవారం కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో జరుగగా దానికి ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. రాహూల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో భాగంగా కర్నాటక రాష్ట్రంలో జరిగిన జోడో యాత్రలో కీలక భాద్యతలు జోడో యాత్రను విజయ వంతం చేయటంలో భాద్యత తీసుకున్నారు. కాగా భారత్‌జోడో యాత్ర సోమవారం శ్రీనగర్‌లో ముగించుకుని అక్కడ ఏర్పాటు చేసిన బహింరగ సభలకు ఏఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ భారత్‌జోడో యాత్ర స్పూర్తితో రానున్న పార్లఎంటు ఎన్నికల్లో, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని ఆయన అన్నారు. ఆయనతో పాటు ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.



# ఫ్రెండ్స్‌క్లబ్ అధ్యక్షునిగా గోపాల్‌రెడ్డి, ప్రధానకార్యదర్శిగా ప్రసాదరావు ఎన్నిక

మంథని - ప్రభాతవార్త



మంథని ఫ్రెండ్స్ క్లబ్ నూతన అధ్యక్షునిగా పోరెడ్డి గోపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మిర్యాల ప్రసాదరావు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. సోమవారం జరిగిన ఎన్నికల్లో ఉపాధ్యక్షునిగా సువర్ణ గణపతి, సంయుక్త కార్యదర్శులుగా మల్క గోపాల్‌రావు, భీముని వెంకటస్వామి, ట్రెజరరీగా బెల్లంకొండ రవీందర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఆకుల రాజబాబు, పుట్ట ముకేష్, పెండ్లి ప్రభాకర్‌రెడ్డి, కట్టెకోల సదానందం, గుండా పాపారావులను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల అధికారులుగా ఏ.గంగాధర్, రాంపల్లి చంద్రమౌళి వ్యవహారించారు. నూతన కార్యవర్గానికి పలువురు అభినందనలు తెలిపారు.



# సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ



మానకొండూర్, ప్రభాతవార్త :

మండలంలోని కొండపల్కల గ్రామంలో గడ్డం మార్కొండయ్యకు సీఎంఆర్‌ఎఫ్ పథకం ద్వారా మంజూరైన రూ.60వేల రూపాయల చెక్కును బాధిత కుటుంబానికి సోమవారం గ్రామ బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు అందజేసి, వీకు అండగా మేము ఉన్నామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు బొల్లం శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షుడు ఆడప శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మహిళ మండల అధ్యక్షురాలు బొంగొని రేణుక, గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లగొండ తిరుపతిగౌడ్, కొత్తిరెడ్డి సంపత్‌రెడ్డి, కంది బాపురెడ్డి, దాసరి శ్రీనివాస్, దాసరి రాజుకుమార్, మెంగాని శ్రీనివాస్, దూలం తిరుపతి, దరిపెల్లి సంపత్, నాగిశెట్టి క్రాంత్ పాల్గొన్నారు.




# నేటి యువత గాంధీజీ అడుగు జాడల్లో నడుచుకోవాలి



మంథని – ప్రభాతవార్త

నేటి యువతరం జాతిపిత మహాత్మాగాంధీ చూపిన మార్గంలో నడుచుకోవాలని అహింసా ద్వార ఏదైన సాధించ వచ్చునని హింసతో అన్ని కోల్పోతామని డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్ అన్నారు. సోమవారం మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక గాంధీచౌక్‌లో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ ఎంచుకున్న మార్గం ద్వారనే భారతదేశానికి సా ్వతంత్ర్యం వచ్చిందని అహింసా, సత్యాగ్రహాం ద్వార ప్రాణనష్టం లేకుండా స్వాతంత్ర్యం తీసుకవచ్చిన మహానీయుడుని ఆయన అన్నారు. గాంధీ చూపిన మార్గంలో నేటి యువత నడుచుకోవాలన్నారు. యువత తప్పుదారిలో పయనించి జీవితాలను పాడుచేసుకోవద్దన్నారు. గాంధేయ మార్గం అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుందన్నారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

# సీనియర్ జర్నలిస్టును పరామార్శించిన జడ్పీ ఛైర్మన్

మంథని – ప్రభాతవార్త



మంథని పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు కొమురోజు మారుతి ప్రమాదవశాత్తు కిందపడి కాలు ప్యాక్చర్ అయి నీమ్స్‌లో చికిత్స పొందుతుండగా సోమవారం జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు ఆసుపత్రికి వెళ్లి పరామార్శించారు. ఈ సందర్బంగా జడ్పీ ఛైర్మన్ మారుతి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని అతనికి మెరుగైన వైద ్య సేవలు అందించే విధంగా ఆసుపత్రి వైదు ్యలతో మాట్లాడారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బొద్దుల

సుల్తానాబాద్, ప్రభాతవార్త :

మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన సంకేనపల్లి మదన్మోహన్ ఇటీవల ప్రమాదంలో గాయపడి ఇంటివద్దనే చికిత్స పొందుతున్నాడు. బాధితుడు పనిచేసుకుందామన్న గాని పనిచేసుకునే స్థితిలో లేకపోవడంతో తన చికిత్సకు, మందుల కొరకు జూలపల్లి జడ్పీటీసీ కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొద్దుల లక్ష్మణ్ దృష్టికి పలువురు తీసుకెళ్లగా కేసీఆర్ సేవాదళం జిల్లా ప్రధాన కార్యదర్శి దండే వెంకన్నపటేల్,చాతల కాంతయ్య ఆధ్వర్యంలో బాధితుని సుద్దాల గ్రామానికి వెళ్లి మందుల కొరకు 3వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

**-జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్**

*ఆసిఫాబాద్‌రూరల్,(ప్రభాతవార్త :*

ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో కృషిచేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. సిర్పూర్ మండలం జక్కాపూర్ గ్రామానికి చెందిన డి. సోయబాయి తన భర్త చనిపోయినందుకు కూలి పని చేసుకుంటూ పిల్లలను పోషించు కుంటున్నానని, తనకు వితంతు పెన్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. వాంకిడి మండలం బాబాపూర్ గ్రామానికి చెందిన మడవచి జంగు తనకు కెరమెరి మండలంలో ఉన్న భూమి కొమురం భీం ప్రాజెక్టు కింద పోయిందని, తనకు రావల్సిన నష్టపరిహారాన్ని ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చింతలమానేపల్లి మండలం రనవెల్లి గ్రామానికి చెందిన భోగ్రాగడే చొక్కారావ్ తనకు 66 సంవత్సరాల వయస్సు ఉందని, వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. సిర్పూర్ (టి) మండల పెద్దబండ గ్రామానికి చెందిన కారన్ బిశ్వాస్ తనకు కుడి కన్ను పూర్తిగా కనబడదని, తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. దహెగాం మండలం చిన్న రాస్పల్లి గ్రామానికి చెందిన కామెర శ్యామ్‌రావు, కామెర శంకరి, కామెర నేతాజీలు తమ దరఖాస్తులో తాము మూడు తరాలుగా గ్రామ శివారులోని ఇనాం భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నామని, ఇట్టి భూమికి ఓఆర్‌సి పట్టా మాకు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. అదే విధంగా జిల్లాలోని ఆయా మండలాలకు చెందిన పలువురు తమ సమస్యలపై కలెక్టర్‌కు అర్జీలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే విధంగా కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ధ్యేయం

**-ఎమ్మెల్యే కోనేరు కోనప్ప**

*బెజ్జూర్,(ప్రభాతవార్త :*

మండలంలోని గెర్రెగూడ గ్రామంలో ఈనెల 26వ తేదీన ప్రారంభించిన కుమ్రం భీం స్మారక వాలీబాల్ క్రీడలు సోమవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా విజేతలకు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప బహుమతులను అందించారు. ప్రథమ బహుమతి చింతల మానేపల్లి జట్టుకు 17వేల రూపాయలు, ద్వితీయ బహుమతి గెర్రెగూడ జట్టుకు 11వేల రూపాయల నగదును అందించారు. ఈ సందర్భంగా క్రీడలు శారీరక వికాసంతో పాటు మానసిక వికాసానికి ఎంతో తోడ్పడుతాయని వారన్నారు. మారుమూల గ్రామాలు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని రోడ్లు, వంతెనలు తప్పని సరిగా పూర్తిచేసి చూపిస్తామని అన్నా రు. ఈ కార్యక్రమంలో సహకార సం ఘం జిల్లా వైస్ చైర్మన్ కుమ్రం మాంతయ్య, జడ్పిటిసి పంద్రం పుష్పలత, కోఆప్షన్ సభ్యుడు బషరత్ ఖాన్, పిఏసిఎస్ చైర్మన్ ఓం ప్రకాష్, ఎంపిటిసి లంగారి శ్రీనివాస్, నాయ కులు సకారాం, ఇస్తారి పాల్గొన్నారు.



# విధులకు హాజరుకాని అంగన్‌వాడీ టీచర్‌పై చర్య తీసుకోవాలి

**- మండల సమావేశంలో ఎంపీపీ పెందూర్ మోతీరాం**

*కెరమెరి,(ప్రభాతవార్త :*




గ్రామంలో విధులకు హాజరు కాని అంగన్‌వాడీ టీచర్‌పై చర్యలు తీసుకోవాలని ఎంపీపీ పెందోర్ మోతిరాం అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎంపిపి మాట్లాడారు. ఐసీడీఎస్ సూపవైజర్ లత సభలో నివేదిక చదువుతుండగా ముకదాంగూడలో అంగన్‌వాడీ టీచర్ రాకపోవడంతో గ్రామంలో పౌష్టికాహారం అంద డం లేదని, ఈ విషయంపై సంబంధిత శాఖల అధికారు లకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని సర్పంచ్ పతంగే లింబాదాస్ సభ దృష్టికి తీసు కొచ్చారు. దీంతో స్పంది ంచిన ఎంపీపీ, జడ్పిటిసిలు పని చేయని ఉద్యోగులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, ఆ ప్రాంతంలోని గర్భిణిలకు, చిన్నారులకు పౌష్టికాహారం అంది ంచేలా చూడాలని చెప్పారు. రేషన్ షాపుల్లో ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బియ్యంపై ఎలాంటి ఆందోళన చెందవద్దని, అందులో పోషక విలువలు అందించే పదార్థాలు కలిపి ఉన్నాయని తహసీల్దార్ సాయన్న పేర్కొన్నారు. కొత్తగా నమోదు చేసే ఓటరు లిస్ట్‌లో 18 సంవత్సరాలు నిండిన వారితో పాటు మొత్తం ఓటర్ల లిస్టు సక్రమంగా ఉండేలా అందరూ పరిశీలించాలని చెప్పారు. ఈ సందర్భంగా చౌకధరల దుకాణాల సంఖ్య పెంచాలని సభ్యుడు డిమాండ్ చేయగా, గ్రామ పంచాయతీల వారిగా సరుకుల పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సభలో తీర్మాణం చేశారు. కెస్లాగూడ చెరువులో ఏర్పాటు చేసిన గేటుకు మరమ్మతులు చేసి సాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలని వైస్ ఎంపిపి అబుల్ కలాం ప్రతిపాదనల చేశారు. గోయాగాం, కెరమెరిలోని కొన్ని ప్రాంతాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరాల లేదని సభ్యులు సభలో దృష్టికి తీసుకురాగా ఏఈ విశ్వేశ్వర్ వెంటనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గాదేవేణి మల్లేష్, జడ్పిటిసి దుర్పతాబాయి, తహసీల్దార్ సాయన్న, ఎంపీవో సుదర్శన్, మండల ప్రత్యేక అధికారి ఆడె ప్రకాష్, ఏఈలు నజ్మొద్దీన్, మందపెల్లి శ్రీనివాస్, విశ్వేశ్వర్, స్టీవెన్, ఏవో గోపికాంత్, వైద్యాధికారి వెంకటేష్, ఏపీఓ మల్లయ్య, ఏపీఎం జగదీశ్వర్, ఐసీడీఎస్ సూపర్ వైజర్ లత కుమారితో పాటు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ వర్ధంతి

*ఆసిఫాబాద్‌రూరల్,(ప్రభాతవార్త :*

మహాత్మాగాంధీ వర్ధంతిని వాసవిక్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం పట్టణంలోని గాంధీచౌక్‌లో గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ సభ్యుడు, ఆర్యవైశ్యులు మాట్లాడుతూ దేశానికి గాంధీజీ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు చిలువేరి వెంకన్న, గుండా వెంకన్న, లచ్చన్న, గిరీష్,వేణుగోపాల్, రమేష్, శ్రీనివాస్, అముల్, అమిత్, వాసవి క్లబ్ అధ్యక్షుడు రవీందర్ పాల్గొన్నారు.



కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## కళాశాలల్లో బయోమెట్రిక్ హాజరు ప్రారంభం

*ఆసిఫాబాద్ రూరల్,(ప్రభాతవార్త :*

జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి బయోమెట్రిక్ హాజరు అమలు ప్రారంభమైనట్లు జిల్లా మాధ్యమిక విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నుండి అన్ని కళాశాలల్లో బయోమెట్రిక్ మిషన్లు ప్రారంభించబడినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర టెక్నికల్ సర్వీసెస్ (టీఎస్‌టిఎస్) వారి ఆధ్వర్యంలో బయోమెట్రిక్ హాజరుకై ప్రత్యేక వెబ్ సైట్ రూపొందించబడిందని, ప్రతీ ఉద్యోగి ఆధార్ బయోమెట్రిక్ తో హాజరు నమోదు చేయబడుతుందని అన్నారు. విజన్ టెక్ కంపెనీ వారి అబాస్ (ఆధార్ బేస్డ్ అటెండెన్స్ సిస్టమ్) మిషన్లు అందజేయబడ్డాయని అన్నారు. ప్రతీ కళాశాలలో బయోమెట్రిక్ ఇంచార్జ్ ఆధ్వర్యంలో మిషన్ నియమావళిని అమలు పరుస్తారు. కళాశాలల్లో బయోమెట్రిక్ మిషన్లను వాడడం, రోజువారి సెలవులు, ఆన్ డ్యూటీ తదితర నమోదుకై 31వ తేదీ మంగళవారం నాడు మధ్యాహ్నం 2 గంటలకు ఇంటర్ విద్య కార్యాలయంలో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

## రైతుపై అడవి పంది దాడి

*వాంకిడి,(ప్రభాతవార్త :*



వాంకిడి మండలంలోని చౌపన్‌గూడ గ్రామ పంచాయతీ పరిధిలోని చిన్న పుల్లారా గ్రామానికి చెందిన కొమురం మారుతి (35) అనే రైతు ఉదయం 9.30 గంలకు వ్యవసాయ పనుల నిమిత్తం చేనుకి వెళ్లాడు. జొన్నకి కాపలాగా ఉన్న సమయంలో అకస్మాత్తుగా అడవి పంది దాడి చేసింది. దీంతో చాతి మీద తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న సర్పంచ్ సిడాం అన్నిగా ఘటనా స్థలానికి చేరుకొని అంబులెన్‌సని పిలిపించి బాధితుడిని వాంకిడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమయానికి స్పందించిన సర్పంచ్ సిడం అన్నిగను గ్రామస్థులు అభినందించారు.

## వంతెన పనులు ప్రారంభించాలని తహసీల్దార్‌కు వినతిపత్రం

*కెరమెరి,(ప్రభాతవార్త :*




మండలంలోని అనార్‌పల్లి, అక్కాపూర్ గ్రామవాగురై అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని ఆ గ్రామాల నాయకులు సోమవారం తహసీల్దార్ సాయన్నకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంతెన మంజూరై కొన్ని సంవత్సరాలు గడుస్తున్న ఇంకా పనులు పూర్తి కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఏఈ స్టీవెల్ స్పందిస్తూ గత కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లనే పనుల్లో జాప్యం జరిగిందని, దానిని రద్దుచేసి కొత్త టెండర్ ద్వారా పనులు పూర్తి చేశామన్నారు. దానికి సంబంధించిన ప్రక్రియ కొనసాగుతుందని, ప్రజలు సంయమనం పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శేషరావ్, వెంకట్, విజేష్‌నాయక్, రూప్‌లాల్, తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం

**-జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



కేంద్ర హోంశాఖ నిర్దేశం మేరకు జాతీయ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.ఉదయ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన ఉదయం 11 గంటలకు క్రమశిక్షణతో రెండు నిమిషాల పాటు జిల్లా కార్యాలయం అధికారులు మౌనం పాటించారు. జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్‌రెడ్డి సూచన మేరకు జిల్లాలోని అన్ని పోలీసు కార్యాలయాలు, పోలీసు స్టేషన్‌ల సిబ్బంది రెండు నిమిషాల మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడారు. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల సేవలను వివరించారు. ప్రతి ఏటా జనవరి 30న భారత దేశమంతా ఈకార్యక్రమాన్ని జరుపుకోవడం ఆనవాయితీగగా వస్తుందని పేర్కొన్నారు. దేశభద్రత, ప్రజల రక్షణ కోసం పోలీసులు తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పిస్తూ ఉంటారని కొనియాడారు. ఈకార్యక్రమంలో కార్యాలయం ఏఓ మహమ్మద్ యూనుస్ అలీ, పర్యవేక్షకులు ఎంఏ జోసెఫిన్, గంగాధర్, ఎంటీఓ ఎం. శ్రీపాల్, పింగగర్ ప్రింట్ నిపుణులు శ్రీనివాస్, సెక్షన్ అధికారులు టి. మురళీ మోహన్, పోలీసు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, కార్యదర్శి గిన్నెల సత్యనారాయణ, ఐటీ కోర్ ఎం ఏ రియాజ్, డీసీఆర్‌బీ సీఐ గణవంతరావు, ఎస్సై ఎంఏ హకీం, హెడ్ కానిస్టేబుల్ అతావుల్లా ఖాన్ పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతీయువకులకు ఉచిత శిక్షణ

ఉట్నూర్, ప్రభాతవార్త:

సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఆదేశాల మేరకు స్థానిక యూత్ ట్రైనింగ్ సెంటర్, కేబీ కాంప్లెక్స్‌లో గ్రూప్-1, 2,3,4లో యువతీయువకులకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు జాబ్స్ జిల్లా మేనేజర్ నాగభూషన్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే గోండి (ఆదివాసీ) సాంస్కృతిక సంప్రదాయ సంబంధించిన పెయింట్స్‌లో నెల రోజుల పాటు ఉచిత భోజన వసతితో కూడిన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఫిబ్రవరి 10లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు.

## జెండాను ఆవిష్కరించిన కాంగ్రెస్‌నాయకులు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:




కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారత్ జోడో యాత్ర ముగింపు సందర్భంగా తలమడుగు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట మండల కాంగ్రెస్ పార్టీ శాఖ ఆధ్వర్యంలో నాయకులు జెండాను ఆవిష్కరించారు. అనంతరం గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు భారతదేశంలో, తెలుగుగ రాష్ట్రాలలో ఎంతో చేశామని, ప్రజల కోసమే ఈ జోడోయాత్రను రాహుల్‌గాంధీ తీశారని,ప్రజల కష్టాలు ఈ యాత్రలో రాహుల్ గాంధీ తెలుసుకున్నారన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, కన్వీనర్ కళ్యాణం రాజేశ్వర్, ఎస్సీ సెల్ అధ్యక్షుల నిత్యడి అశోక్, మైనార్టీ అధ్యక్షులు రఫీక్ జిల్లా నాయకులు ప్రకాష్‌రావు, నారాయణ, మండల యూత్ అధ్యక్షులు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్మజ్ఞానం గురించి ప్రతి ఒక్కరూతెలుసుకోవాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

తలమడుగు మండలంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం సాయి లింగి గ్రామంలో చాలా అద్భుతంగా విద్యార్థులకు ఆత్మజ్ఞాన శిక్షణ ధ్యాన శిక్షణ శాఖహార విశిష్టత గురించి చెప్పడం జరిగింది. 300 మందితో 20 మంది టీచర్లు ఆత్మజ్ఞాన బోధ ఆదిలాబాద్ సీనియర్ పిరమిడ్ మాస్టర్స్ సునీత వెంకట్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సువర్ణ, అశోక్‌లు ఉన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు

**- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కె. వరుణ్‌రెడ్డి**

ఉట్నూర్, ప్రభాతవార్త:



ప్రజా సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ పీఓ కె.వరుణ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ఉమ్మడి జిల్లాలోని మారుమూల గిరిజన గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలంటూ పీఓకు దరఖాస్తులను సమర్పించారు. ఉట్నూర్ మండలం లింగోజి తాండకు చెందిన జె. రవి కిరణ్ తనకు డైనోస్టిక్ సెంటర్ మంజూరు చేయాలని, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వట్టివాగు గ్రామానికి చెందిన కె.వినోద్ కుమార్ తనకు వాహనం కొనుగోలుకు సబ్సిడీ రుణం మంజూరు చేయాలని కోరారు. సమస్యలపై క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ ప్రజావాణిలో డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ దిలీప్‌కుమార్, ఏపీఓ జనరల్ కనక భీంరావు, అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి కొమురం బాలు, ఏపీఓ పీవీటీజీ ఆత్రం భాస్కర్, ఈఈ రాథోడ్ భీమ్‌రావు, ఓఎస్‌డీ క్రిష్ణయ్య, ఏకో రాంబాయి, జేడీఎం నాగభూషణ్, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్, మెస్రం మనోహర్, హెచ్ఓ సుధీర్ పాల్గొన్నారు.

## నాగోబా దేవాలయ హుండీ లెక్కింపు

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



ఆదివాసీల ఆరాధ్య దైవంగా కేస్లాపూర్‌లోని నాగోబా జాతర దాదాపు వారం రోజుల పాటు కొనసాగింది. ఈసందర్భంగా సోమవారం జాతర ముగింపుతో మెస్రం వెంకట్‌రావ్ ఆధ్వర్యంలో నిర్వహించిన హుండీ లెక్కింపులో భాగంగా ప్రభుత్వ అధికారులు మెస్రం వంశీయులతో కలిసి హుండీ ఆదాయం లెక్కించారు. హుండీ లెక్కింపు అనంతరం వివరాలు నాగోబా హుండీ ద్వారా రూ. 8,94835, తైబజార్ ద్వారా రూ.12,42178, మొత్తం రూ.21,37013 వచ్చాయని అధికారులు తెలిపారు.

## రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని సోమవారం జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో ఇచ్చోడ సీఐ నైలు నాయక్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదిలాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీనివాస్‌రావు, డీఎస్పీ చంద్రబానులు పాల్గొన్నారు. ఈసందర్భంగా అడిషనల్ ఎస్పీ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ రోడ్డు భద్రత వారోత్సవాలపై అవగాహన, ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి జీవీకేఎంఆర్ ఎమర్జెన్సీ హెల్త్ కేర్ సెంటఐన వైద్య సిబ్బంది మెడికల్ అధికారులు సుమన్ మధుసూదన్‌రావు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో హైదరాబాద్ నుంచి వచ్చిన డీఎస్పీ చంద్రబాను, ఇచ్చోడ సీఐ నైలునాయక్, ఎస్సై సాయన్న,ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## నేడు మైనార్టీ రుణాల కోసం లక్కీడ్రా

నేరడిగొండ, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఉదయం 11.30గంటలక మైనారీన రుణదారుల ఎంపిక కోసం లక్కీ డ్రా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఇది వరకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.

# ఆదిలాబాద్ వార్త

## పలు కుటుంబాలను పరామర్శించిన బలరాం జాదవ్

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండలంలోని కుప్టి గ్రామానికి చెందిన ఓర్స రాజేశ్వర్ పొలానికి వెళ్లేటప్పుడు ప్రమాదవశాత్తు బైక్ ప్రమాదానికి గురై మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న రాష్ట్ర జూనియర్ లెక్చరర్స్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే కూమారి గ్రామానికి చెందిన పుర్రె భోజన్న, మేడిపట్ల రాములు అనారోగ్గయ సమస్యలతో చనిపోవడం జరిగింది. ఈవిషయం తెలుసుకున్న బలరాం జాదవ్ ఇరు కుటుంబాలను పరామర్శించారు. ఈకార్యక్రమంలో కుప్టి వీడీసీ అధ్యక్షులు నవీన్ చారి, సామాజిక కార్యకర్త కొయ్యడీ గంగాయ్య, ప్రభాకర్, అగ్గు రమేశ్, ప్రశాంత్, సుదీర్, రాజశేఖర్, మణికంఠ, శ్రీధర్, రాజశేఖర్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైల్డ్ లైఫ్‌లో అవగాహన కల్పించిన లింగంపల్లి కృష్ణ

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



40 మంది బీట్ ఆఫీసర్లకు వైల్డ్ లైఫ్ ఫొటోగ్రాఫర్ లింగంపల్లి కృష్ణ అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్ర అటవీశాఖ దూలపల్లి అకాడమీ హైదరాబ్ నుంచి ఇటీవల కొత్తగగా రిక్రూట్‌మెంట్ అయిన 40 మంది బీట్ ఆఫీసర్లు ఆదిలాబాద్ జిల్లాలోని మావల మండలంలోని హరితవనంను సందర్శించారు. వీరికి వైల్డ్‌లైఫ్ ఉన్న ముఖ్య అంశాలపై వివరించాలని హైదరాబాద్ నుంచి ఆ శాఖ అధికారులు కృష్ణను కోరగగా అందుకు కృష్ణ వారి ఆదేశాల మేరకు వారికి వైల్డ్ లైఫ్‌లో ఉన్న ప్రాముఖ్యత గురించి వివరించారు. అంతేకాకుండా కృష్ణ తీసిన అటవీ,పక్షులు, జలపాతాల చిత్రాలను వారికి చూపించి వాటిప్రాధాన్యత తెలిపారు. కృష్ణ తీసిన చిత్రాలను చూసి బీట్ అధికారులు సంతోషం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో బీట్ ఆఫీసర్లు అన్ని వేళాల అడవిని కాపాడానికి కృషి చేయాలని, అదేవిధంగా అడవిలో ఉండే వన్య ప్రాణాలను కాపాడేందుకు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో అకాడమీ అధికారులు సుభాష్ చంద్ర, గీత, ఎఫ్ఆర్ఓ గులాబ్ సింగ్, ఎఫ్‌బీఓ ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

## బాధితుని పరామర్శించిన బంజారయువసేన నాయకులు

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

ఇటీవల అనారోగ్యం బారినపడి హైదరాబాద్‌లో కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికీ వచ్చిన బంజారా సామాజిక కార్యకర్త రాథోడ్ అనిల్‌ను బంజార యువసేన నాయకులు పరామర్శించారు. ఈసందర్భంగా ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళ రాష్ట్ర నాయకులు జాదవ్ జమున నాయక్, రాథోడ్ రాధాబాయి, జిల్లా అధ్యక్షులు సంజీవ్, నాయకులు, మండల నాయకులు జాదవ్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.



# మార్కెట్ చైర్మన్ సింహాసనం ఎవరి చెంత చేరునో

**-ముగిసిన లక్షెట్టిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పదవీ కాలం**

**-కొత్త చైర్మన్ ఏర్పాటుకై ఎవరికి వారు పైరవీలు**

**-ఆశావాహులు ఐదుగురు**

లక్షెట్టిపేట, ప్రభాతవార్త:



లక్షెట్టిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కాలం గత డిసెంబర్ నెల 18వ తారీఖుతో ముగిసిపోయింది. దండేపల్లి, లక్షెట్టిపేట మండలాలను కలుపుకోని లక్షెట్టిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పాటు అయినప్పటికి 53సంవత్సరాలు అవుతుంది. ఇక్కడ మార్కెట్ కమిటీలు 1969వ సంవత్సరం నుండి కొనసాగుతున్నది. ఇప్పటి వరకు సుమారుగా ఏడుగురు చైర్మన్‌లు ఈ పీఠం ఎక్కి పదవి కాలం ముగించుకున్నారు. చివరిగా మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కేతిరెడ్డి సంధ్యారాణి పీఠం ఎక్కి తన పదవీకాలం పూర్తి చేసుకుంది. ఈసారి సింహాసనం ఎస్సి జనరల్‌కు కేటాయించడంతో కొత్త చైర్మన్ ఎవరనేది ప్రశ్నాత్మకంగా మారింది. రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎవరికి ఇవ్వాలన్న గుసగుస వినిపిస్తుంది. ఈ పీఠం కోసం దండేపల్లి లక్షెట్టిపేట మండ లాల నుండి ఆశావా హులు భారీగానే పైరవీలు సాగిసు_న్నారు. పీఠం ఎవరు ఎక్కాలన్న అది మొత్తం మంచిర్యాల శాసనసభ్యుడు నడిపెల్లి దివాకర్ రావు నామినేటెడ్ చేసి పురును ప్రభుత్వంకు పంపిచాల్సి ఉంటు ంది. ప్రస్తుతం అం దుకోసం రెండు మండలాల ముఖ్య నాయకులు చైర్మన్ నియామకం కోసం కసరత్తు మొదలుపెట్టారు.

## -ఆశావాహులు వీరే

లక్షెట్టిపేట మార్కెట్ కమిటీ ఏర్పాటు నుండి ఇప్పటివరకు ఈ సీటు మన మండలం వాసులే ఎక్కువగా కైవసం చేసుకునానద్రు. దండేపల్లి నుండి ముత్తె రాజ మల్లయ్య, కొత్త సత్తయ్య, మినహా లక్షెట్టిపేటకు చెందిన నల్మాస్ కాంతయ్య, చెల్లా నాగభూషణం, గుండ బుచ్చన్న, బియ్యాల తిరుపతి, కేతిరెడ్డి సంధ్యారాణిలకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవీ దక్కింది. ఈ సారి దండేపల్లి మండలానికి ఇవ్వాలని నిర్ణయం తీసు కున్నప్పటికి చైర్మన్ పదవీ ఎస్సి కి కేటాయిం చడంతో మరోసీరి అదృష్టం లక్షెట్టిపేటకు చెందిన నాయకునికి దక్కేటట్టు ఉందని గుసగుసలు వినిస్తున్నాయి. లక్షెట్టిపేటకు చెందిన సీనియర్ నాయకుడు ఉద్యమకారుడు, ఎమ్మెల్యే దివాకర్ రావు చాలా సన్నిహితుడు, దళితుల కోసం అహ ర్నిశలు ముందుండి నడిపించే దొంత నర్సయ్యకి పీఠం దక్కబోతుందన్న గుసగుసలు వినిప స్తున్నాయి. నర్సయ్యతో పాటు లక్షెట్టిపేట మున్సిపాలిటీకి చెందిన తోగారి కాంతయ్య, గుల్లకోటకు చెందిన ఆవునూరి సత్తయ్య కూడా పోటీ పడుతున్నట్లు సమాచారం. అదే విధంగా దండేపల్లి నుండి మాజీ ఎంపీపీ భర్త గొల్ల రాజమల్లు, కన్నెపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ సైతం పీఠం ఎక్కాలన్న కోరికతో తనదైన శైలిలో పైరవి మొదలుపెట్టారు.

## -మరి వైస్ చైర్మన్ ఎవరు

అసలు తీస్ట ఇక్కడే ఉంది. చైర్మన్ పదవీ దొంత నర్సయ్యకా, మరి గోల్ల రాజమల్లుకా లేదా కన్నెపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసుకా అనే మాట పక్కన పెడితే వైస్ చైర్మన్ పదవీ ఎవరిని వర్తిస్తుందో ఈ రెండు మండలాల్లో బిసి కమ్యూనిటీ ఎక్కువగా ఉంది. లక్షెట్టిపట కంటే దండేపల్లిలో బిఆర్ఎస్ పార్టీకి ఒక్కప్పుడు మంచి కరకేజీ ఉండేది. కానీ ఈ మధ్య కాలంలో రోజు రోజుకు బిఆర్ఎస్ దండేపల్లి మండలంలో పట్టు తప్పడంతో ఎమ్మెల్యే తిరిగి పట్టు సాఇంచేందుకు ప్రత్యేక చొరవ చూపుతున్నారు. దండేపల్లి మండలానికి చెందిన ఒక యువ నాయకుడు ప్రజలకై పాటు పడే వ్యక్తి మాజీ వైస్ చైర్మన్ అప్పగిస్తే మళ్ళీ దండేపల్లిలో బిఆర్ఎస్ పార్టీకి తిరుగు ఉండదని బడా నాయకులు రాజేందర్‌కు పదవీ అప్పగించాలని పైరవీలు మొదలు పెట్టారు. ఇందులో ఏ మాత్రం తేడా లేదంటూ లక్షెట్టిపేటకు చెందిన దొంత నర్సయ్యకి చైర్మన్ పదవి కట్టబెట్టి దండేపల్లి మండలం తాళ్లపేటకు చెందిన రాజేందర్‌కు వైస్ చైర్మన్ పదవీ ఇవ్వాలని పార్టీ శ్రేణులు డిసైడ్ అవుతున్నట్లు తెలుస్తుంది.

# వంతెన నిర్మాణానికి భూమి పూజ

హాజీపూర్, ప్రభాతవార్త:



కొలంగూడ గిరిజన గుడెం తండా ప్రజల చిరకాల వాంఛ అయిన వంతెన నిర్మాణం, రోడ్డు నిర్మాణంకు పూర్తి బాధ్యతను తీసుకుంటానని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలంలోని పెద్దంపేట గ్రామం నుంచి కొల్లంగూడగుడెం తండాకు వాగు దాటి వెళ్లేందుకు సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ నుండి ఇటీవల 65లక్షల రూపాయలు నిధులు మంజూరు కాగా సోమవారం ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు స్థానిక నాయకులతో కలిసి వాగుపై వంతెన నిర్మాణానికి భూమి పూజ చేసి శిలా పలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు సాంప్రదాయ పరంగా గిరిజన గూడెం తండా వాసులు స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ బాహ్య ప్రపం చానికి దూరంగా ఉండే గిరిజన తండా ప్రజల కోసం వంతెన నిర్మాణం చేపట్టడం జరిగిందని దానితో పాటు రైతాంగానికి కూడా ఎంతో ఉపయో గపడుతుందన్నారు. కొలంగూడ ప్రజల దశాబ్దాల కళ త్వరలోనే సాకారమవుతుందన్నారు. గూడెం లిఫ్ట్ చెడిపోతే 10కోట్ల 47లక్షల రూపాయలను ప్రభుత్వంచే మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇతర ప్రాజెక్టుల దగ్గర నుంచి మోటరు పంపు ఆన్ చేయడం జరిగిందన్నారు. కానీ ఐదు రోజుల నీటి సరఫరా జరిగిన తర్వాత మళ్లీ మోటరు పంపు చెడిపోవడంతో ప్రతిపక్షాల నాయకులు రాద్ధాంతం చేస్తూ ధర్నాలు, రాస్తారోకోలు చేయడం సరికాదన్నారు. త్వరలోనే గూడెం లిఫ్టు రెండో మోటర్ పంపు ఆన్ చేస్తామన్నారు. ప్రత్యేకంగా హాజీపూర్ మండలంలో 83కోట్ల 50లక్షల రూపాయలతో కొత్తగా లిఫ్ట్ మంజూరు చేయడం జరిగిందన్నారు. హాజీపూర్, లక్షెట్టిపేట, దండేపల్లి మండలలో వ్యవసాయ భూములను సస్యశ్యామలం ఉంచేందుకు ప్రతీ గుంటకు నీరు వచ్చేలా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా వంతెన నిర్మాణానికి కృషి చేసినందుకు కొలంగూడ తండా వాసులతో పాటు పెద్దంపేట గ్రామ రైతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మందపల్లి స్వర్ణలత శ్రీనివాస్, ఐటిడిఎ డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శబ్బాజ్ అహ్మద్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సాయి కృష్ణ, స్థానిక సర్పంచ్ పొట్టాల సుమలత శ్రీశైలం గౌడ్, వైస్ ఎంపీపీ బేతు రమాదేవి-రవి, ఎంపీపీటీసీ జాడి వెంకటేష్, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ పుస్కూర్ శ్రీనివాస్ రావు, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మొగిలి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మాధవవరపు జీవన్ రావు, యూత్ అధ్యక్షులు దొమ్మటి బాపు, మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె భూమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాగి వెంకటేశ్వర్ రావు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గొల్ల శ్రీనివాస్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కోటే సత్తయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## నృత్యకళ మహోత్సవ కార్యక్రమం కరపత్రాల విడుదల

మందమర్రి, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమీ సౌజన్యంతో, టాలెంట్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో, మంచిర్యాల జిల్లా సాంస్కృతిక సమాఖ్య నిర్వహిస్తున్న నృత్య కళ మహోత్సవం 2023 కార్యక్రమం కరపత్రాలను విడుదల చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ నల్లాల భాగ్యలక్ష్మీ, మాజీ ప్రభుత్వ విప్ శాసన సభునయలు నల్లాల ఓదెలు. ఈ కార్యక్రమంలో పలువురు నృత్య, సంగీత కళాకారులకు కళా పురస్కారాలు అందజేయడం జరుగుతుందని ప్రోగ్రాం నిర్వాహకులు సునర్కార్ రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఇంచార్జ్ మాయ రమేషన, కార్యక్రమ సభ్యులు శేఖర్, శిరీష్, చంద్రకాంత్, వెంకటేష్, యోగి తదితరులు పాల్గొన్నారు.



# మంచిర్యాల వార్త

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం

**-జిల్లా కలెక్టర్ భారతి హోళ్ళికేరి**

మంచిర్యాల, ప్రభాతవార్త:



ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ భారతి హోళి కేరి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జన్నారుం మండలం కవ్వాల్ గ్రామానికి చెందిన జునుగురి భారతి తాను గ్రామ శివారులోని భూమిలో కాస్తుదారులుగా 1991 నుండి కొనసాగుతుందని ఇట్టి భూమికి వేరోకరికి పట్టా పాసు పుస్తకం జారీ చేశారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భీమారం మండల కేంద్రానికి చెందిన గాలిపెల్లి లత తనకు భీమారం శివారులో భూమి ఉండి పట్టాదారు పాసు పుస్తకం కలిగి ఉన్నానని, తన భూమిలోకి అక్రమంగా చొరబడి కబ్జాకు పాల్పడి తనను వేధిస్తున్న వారిపై చర్యలు తీసుకోని తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం కవ్వాల్‌గ్రామానికి చెందిన జునుగురి దుర్గయ్య, జునుగురి శంకర్, జాడ్ రెడ్డి, జాడి శివలింగు తాము దాదాపు 17 మంది రైతులము కవ్వాల్ శివారులోని భూమిలో 1975లో డిక్రీ పొంది అప్పటి కాస్తుదారులుగా ఉన్నామని, ఈ విషయమై పరిశీలించి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైపులకు తూట్లు

**-ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు**

**-ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బాధితుడు**

దండేపల్లి రూరల్, ప్రభాతవార్త:



ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకానికి తూట్లు పడుతున్నాయి. ఇంటింటికి మంచినీరు అందించే పథకం నీరుగారుతోంది. నాసిరకమైన పనులతో పైపులైన్లు ఎక్కడికక్కడ లీకేజీల పాలవుతున్నాయని దండేపల్లి మండల కేంద్రానికి చెందిన ధికొండ లచ్చయ్య సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. మంచిర్యాల జిల్లా దండేపల్లి మండల కేంద్రంలో ఇంటింటికి భగీరథ పథకం ద్వారా తాగునీరు అందించేందుకు వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేశారు. అందులో 120 కె ఎల్ వాటర్ ట్యాంకు నుంచి పరిధిలో భగీరథ కనెక్షన్లు ఉన్న ఇండ్లను ఇప్పటి వరకు నీళ్లు రాలేదని ఈ సమస్యను ఎన్నిసార్లు అదికారుల దృష్టికి తీసుకువెళ్లిన పత్రికల్లో వార్తలు వచ్చిన ఇప్పటి వరకు సమస్య పరిష్కరం కాలేదని దికొండ లచ్చయ్య ఆవేదన వ్యక్తం చేశారు. దీనిలో భాగంగా సోమవారం ప్రజా ఫిర్యాదుల విభాగం(జిల్లా అధికారి) దండేపల్లిలో ఫిర్యాదు చేసినట్లు లచ్చయ్య తెలిపారు. ఇకనైన సంబంధిత అధికారులు తాగు నారు అందించేలా చర్యలు చేపడతారా ? లేదా? వేచి చూడాల్సిందే?

# పోడు పట్టాల పంపిణీ, అటవీ సంరక్షణ చర్యలు సమాంతరంగా చేపట్టాలి

**- అర్హులందరికీ పోడు పట్టాల పంపిణీ కిచర్యలు**

**- రాష్ట్రవ్యాప్తంగా 12.81 లక్షల మంది ప్రజలకు కంటి పరీక్షలు, 2.94 లక్షల మందికి కళ్లద్దాల పంపిణీ**

**- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు సత్యవతి రాథోడ్, ఇంద్రకరణ్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

ఫిబ్రవరి నెలలో పోడు భూముల పట్టాలను అర్హులకు పంపిణీ చేయడం జరుగుతుందని రాష్ట్ర మహిళా, శిశుసంక్షేమ, గిరిజన అభివృద్ధి శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి మంత్రులు సత్యవతి రాథోడ్, ఇంద్రకరణ్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిలు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాఆరు. కంటి వెలుగు, మన ఊరు మనబడి, పోడు బూములు, పామాయిల్, టీచర్ల బదిలీలు, జివో 58,59లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ పోడు భూముల సమస్యకు సంబంధించి సీఎం కేసీఆర్ స్పష్టమైన ఆదేశాలు జారీచేశారని, ఇప్పటికే క్షేత్రస్థాయిలో వందశాతం సర్వే, గ్రామసభలు పూర్తిచే శామన్నారు. పోడుభూముల పట్టాలను ఫిబ్రవరి నెలలో సిఎం కేసీఆర్ ఆదేశాల మేరకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి న్యాయం చేయాలని తెలిపారు. మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ సబ "కమిటి ఏర్పాటుచేసి సమస్యను కొలిక్కి తీసుకుని రావడం జరిగిందన్నారు. పోడు భూముల పట్టాల పంపిణీ అనంతరం ఒక్క ఇంచు భూమి కూడా ఆక్రమణకు గురి కాకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి శాంతికుమారి మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటిస్తూ అర్హులందరికీ పోడు పట్టాల పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. పోడు భూముల పట్టాల కోసం వచ్చిన దరఖాస్తు తిరస్కరించే పక్షంలో దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలని సిఎస్ అన్నారు. ముందుగా ఎస్‌డిఎల్‌సి పూర్తి చేసిన దరఖాస్తులను ఆమోదించి ఫిబ్రవరి 6 నాటికి పోడు భూముల పట్టాలు ప్రింటింగ్ పూర్తిచేసి సీఎం కేసీఆర్ నిర్ణయించిన తేది నుంచి పంపిణీకి సన్నద్ధం చేయాలని ఆదేశించారు. హోల్డ్‌లో పెట్టిన దరఖాస్తులను, తిరస్కరించిన దరఖా స్తులను మరోమారు పరిశీలించి మార్గ దర్శకాల ప్రకారం రెండు ఆధారాలు ఉంటే ఆమోదించాలని సీఎస్ ఆదేశించారు. అనంతరం కంటివెలుగు, మన ఊరు మనబడి, టీచర్ల బదిలీలు, ఆయిల్‌పామ్ సాగుపై కలెక్టర్లతో సీఎస్ చర్చించారు. కంటి శిభిరాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 12,81,774 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 2.94 లక్షల మందికి కళ్లద్దాలు పంపిణీ చేశామని, 2.05 లక్షల మంది ప్రజలకు ప్రిస్క్రిప్షన్ కళ్లద్దాల ఆర్డర్ చేశామని అన్నారు. టీచర్ల పదోన్నతులు, బదిలీల ప్రక్రియపై జిల్లాలో ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక మెడికల్ బోర్డు క్యాంపు ఏర్పాటు చేయాలన్నారు.



రాష్ట్రవ్యాప్తంగా 17 సమీకృత కలెక్టరేట్ భవనాలను ప్రారం భించడం జరిగిందని, జిల్లాలో ఐడిఓసి నుంచి విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సిఎస్ సూచించారు. ఈవీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్‌లు హేమంత్ బోర్కడే, రాంబాబు, పారెస్ట్ అధికారి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ విడుదలచేసి చార్జిషీట్‌పై మంత్రి హరీష్‌రావు కామెంట్స్ శోచనీయం

**- ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటి చైర్మెన్ మహేశ్వర్‌రెడ్డి**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన వైద్య ఆరోగ్యశాఖ ఛార్జిషీటుపై మంత్రి హరీష్‌రావు కామెంట్స్ శోచనీయని, చార్జిషీట్‌లోఅడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకఉండా నివేదికల పేరుతో మంత్రి హరీష్‌రావు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటి చైర్మెన్ మహేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం విలేకర్లతో మాట్లాడుతూ 2014-2018లో టీఆర్‌ఎస్ మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలపై బహిరంగ చర్చకు సిద్ధమా అని, గాంధీ ఆసుపత్రి, ఉస్మా నియా ఆసుపత్రి, ఎక్కడికైనా రావడానికి నేను సిద్దంగా ఉన్నామని మహేశ్వర్‌రెడ్డి మంత్రి హరీష్ రావుపై ఫైర్ అయ్యారు. 9 ఏండ్లలో ఎన్ని ఆసుపత్రిలు కట్టారని, ఎంతమంది వైద్యులను నియ మించారన్నారు. ఏవేటి కల్పించకుండా మెరుగైన సేవలు, ఆసుపత్రుల్లో డెలివరీలు ఎలా పెరుగుతున్నాయని, దీనికి మంత్రి హరీష రావు సమా ధానం చెప్పా లన్నారు. ఇప్పుడు మంత్రి హరీష్‌రావు ఫేక్ మినిస్టర్ అని తేలిపో యిందన్నారు. 1200 కోట్లతో సెక్రటేరియట్ కడతారు, పార్టీ ఆఫీసులు కడతారు కానీ పేదల కోసం ఒక్క పెద్ద ఆసుపత్రి కూడా కట్టలేదని, ఇది బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని మండిపడ్డారు. నిర్మల్ నియోజకవర్గంలో ప్రైమరీ హెల్త్ సెంటర్లను కమ్యూనిటీ హెల్త్ సెంటర్లుగా మారుస్తూ జీవో ఇచ్చిన ప్రభుత్వం అందుకు తగ్గట్లుగా స్టాఫ్‌నఉ నియమించకుండా బిల్డింగ్స్ నిర్మించకుండా ఎలాంటి మెరుగైన సేవలు అందిస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు.

## కంటి వెలుగును పరిశీలించిన అధికారులు

*ముధోల్, ప్రభాతవార్త :*




ముధోల్ మండల కేంద్రంలోని శివాలయంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిభిరాన్ని సోమవారం తహసిల్దార్ శ్యామ్ సుందర్, ఎంపిడివో సురేష్‌బాబు పరిశీలించారు. ప్రభుత్వం ప్రతీ ఒక్కరు కంటి పరీక్షలు చేసుకునే విధంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిందని, ప్రతీ ఒక్కరూ కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇప్పటి వరకు జరిగిన కంటి పరీక్ష వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ఆకాష్ గడ్‌పాలే, కంటి వెలుగు వైద్యులు, ఆరోగ్యసిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ జర్నలిస్టుకు ఘన సన్మానం

*ఖానాపూర్, ప్రభాతవార్త :*



గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్, జడ్పి చైర్మెన్‌ల చేతులమీదుగా ఉత్తమ జర్నలిస్టుగా ప్రశంసాపత్రం అందుకున్న జనంసాక్షి నిర్మల్ బ్యూరో గుమ్ముల అశోక్ సోమవారం ఖానాపూర్ వచ్చిన సందర్భంగా ప్రెస్‌భవన్‌లో పలువురు జర్నలిస్టులు సన్మానించారు. 20 సంవత్సరాలుగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతూ ఎన్నో పరిశోధన కథనాలు అందించిన అశోక్ జిల్లా కలెక్టర్, జడ్పి చైర్మెన్ చేతులమీదుగా అవార్డు అందుకోవడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకోవాలని జర్నలిస్టులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పుప్పాల శేఖర్, గాండ్ల రాజశేఖర్, సిరిపురం నాగరాజు, అసూరి సంతోష్, మొగిలి నర్సయ్య, తుమ్మనపల్లి సంకేత్, కతులపురం సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త

## రేపు విజేతలకు బహుమతుల ప్రధానం

*జనూర్,ప్రభాతవార్త :*

మండలంలోని గౌరి గ్రామంలో నెలరోజులుగా కొనసాగుతున్న క్రికెట్ పోటీల్లో విజేతలుగా నిలిచే జట్టుకు బుధవారం బహుమతులు ప్రధానం చేయనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు నహిద్‌ఖాన్, పార్టీ కార్యదర్శి షాకీర్‌లు తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నెలరోజులుగా వైఎస్సార్ స్మారక క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గౌరిలో నిర్వహించిన టోర్నమెంట్ మంగళవారం ముగింపు కార్యక్రమం ఉంటుందని ఇందులో గెలుపొందిన జట్టుకు ప్రథమ బహుమతి రూ. 31వేలు పార్టీ జిల్లా అధ్యక్షుడు గోవింద్ నాయక్ చేతుల మీదుగా అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షులు, నాయకులు పాల్గొన నున్నారని తెలిపారు.

## తెలంగాణలో బిజెపి అధికారమే లక్ష్యంగా ఓబిసిలు ఉద్యమించాలి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతాపార్టీ అధికారమే లక్ష్యంగా పనిచేయాలని బీజేపి ఓబీసీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి అమరవేణి నర్సాగౌడ్, రాష్ట్ర కమిటి సభ్యులు పొన్నం నారాయణగౌడ్, పట్టణ అధ్యక్షులు పాతర్ల గణేష్ అన్నారు. సోమవారం రోజు నిర్మల్ జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో నిర్మల్ మండల కమిటి, నిర్మల్ టౌన్ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలో ఓబీసీలకు 27 మందికి మంత్రివర్గంలో చోటు కల్పించిన ఘనత కేవలం బీజేపీకే సాధ్యమైందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీనవర్గాల ప్రజలను అన్నిరంగాలలో అణచివేసి కేసీఆర్ కుటుంబ లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొళ్లగొట్టి పదవులను అనుభవిస్తున్న కేసీఆర్ కుటుంబం, బీఆర్‌ఎస్ పార్టీలను భూస్థాపితం చేసి బీజేపీ పార్టీనీ తెలంగాణలో అధికారంలోకి తెచ్చేవిధంగా ఓబీసీ నాయకులు, కార్యకర్తలు ఉద్యమించాలని అన్నారు. ఓబీసీల హక్కులతోపాటు రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ నిర్మల్ మండల అధ్యక్షులు కొండ మురళీగౌడ్, బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు సాదం అరవింద్, నిర్మల్ మండల అధ్యక్షులు తోకల అనిల్, ప్రధాన కార్యదర్శులు అల్లం భాస్కర్, శ్రీరామోజి నరేష్, కొండ లవ కుమార్‌గౌడ్, నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు తోట సత్యనారాయణ, కొండాజి రాఘవేంద్రచారి, తాటి రవి, గుమిడ్యాల పురుషోత్తం, గౌతమి, అన్నపూర్ణ, సంఘం చందు, , వెంకటరమణ, పాపేష్, మధుకర్, అమృత్ నరేష్, కుంచెపు పోశెట్టి, సంతోష్‌సింగ్, రాజేంధర్‌లు పాల్గొన్నారు. అలాగే నిర్మల్ మండల, పట్టణ ఓబీసీ నూతన కార్యవర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకోనుని, వారికి శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## చట్టాలపై ప్రతి ఒక్కరు అవగహన కలిగి ఉండాలి

*ముధోల్, ప్రభాతవార్త :*

ముధోల్ మండలంలోని ఆష్టా గ్రామంలో రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో సివిల్ రైట్స్‌డేను నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ చట్టాల గురించి, అంటరానితనం, రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై అవగాహన కల్పించారు. గ్రామంలో ప్రతీ ఒక్కరూ కలిసి మెలిసి ఉండాలని అన్నారు. హక్కులతో పాటు బాధ్యతలను తెలుసుకుని ఉండాలని అన్నారు. ప్రజలకు సంబంధించిన పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అభిమన్యు, సర్పంచ్ సుకన్య రమేష్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- సహకార సంఘాలతో రైతులు అభివృద్ధి - రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్





**పెగడపల్లి- ప్రభాతవార్త :** రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని, సహకార సంఘాలతో రైతులు అభివృద్ధి చెందుతున్నారని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మండలంలోని నంచర్ల, దేవికొండ, బతికపల్లి గ్రామాలలో సోమవారం పలు అభివృద్ధి పనులను నాఫ్స్ కోబ్, టిఎస్ క్యాబ్ అధ్యక్షులు కొండూరి రవీందర్ రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం ఉచిత విద్యుత్, సాగు నీరు, రైతు బంధు, రైతు భీమా అమలు చేస్తుందన్నారు. దేశంలో ఎక్కడ కూడ రైతుల కోసం వేరే రాష్ట్రాలలో ఇటువంటి పథకాలు ఎక్కడ కూడ ఆమలు చేయటం లేదన్నారు. సమైఖ్య రాష్ట్రంలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నిలువ చేసే గోదాములు ఉండేవని ఇప్పుడు 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నిలువ చేసే గోదాములు బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్మించుకున్నామన్నారు. త్వరలో 60 లక్షల మెట్రిక్ టన్నుల నిలువ చేసే గోదాముల నిర్మాణానికి ప్రణాళికలు చేస్తున్నామన్నారు. రైతులకు సహకార సంఘాలు సహకారం అందిస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఆదృష్టవంతులు అన్నారు. బిజెపి ప్రభుత్వం కేంద్రంలో ఎనిమిది సంవత్సరాల నుండి అధికారంలో ఉండి ఎమి చేయలేదన్నారు. మాటలు చెప్పటమే కాని చేతలలో లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 48 లక్షల మందికి పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. టిఎస్ క్యాబ్ చైర్మన్ రవీందర్ రావు మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా రైతులు అభివృద్ధి పథకంలో నడుస్తున్నారన్నారు. సమైఖ్య రాష్ట్రంలో సహకార సంఘాలకు ప్రాధాన్యత లేదని, ఇప్పుడు సహకార సంఘాలు ఎంతో అభివృద్ధి పథంలో నడుస్తున్నాయన్నారు. ఆయిల్ పామ్ సాగుకు రైతులకు ఎకరానికి రూ.50 వేయిల రుణాలు ఇస్తున్నామన్నారు రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నంచర్లలో సహకార సంఘం అధ్వర్యంలో రూ.35 లక్షలతో నిర్మించిన గోదాంను ప్రారంభించారు. నంచర్ల రామాలయంలో రూ50 లక్షలతో రాజగోపురం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దేవికొండలో పలు అబివృద్ధి పనులను ప్రారంభించారు. బతికపల్లిలో ఎస్సీ కార్పోరేషన్ ద్వారా శిక్షణ ఇచ్చిన 50 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసీఎంస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, జడ్పీటీసీ కాసుగంటి రాజేంధర్ రావు, ఎంపీపీ గోలి శోభ సురేంధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, నంచర్ల, నందగిరి సహకార సంఘం అధ్యక్షులు మంత్రి వేణు గోపాల్, కర్ర భాస్కర్ రెడ్డి, రైతు బంధు మండ అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు గోలి మహేంధర్ రెడ్డి, గొర్రె భాగ్యలక్ష్మి ప్రశాంత్, తాటిపర్తి శోభరాణి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ సిద్దోగానికి హాజరైన మంత్రి కేటిఆర్



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండల కేంద్రంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో జరుగుతున్న ఎల్లమ్మ సిద్దోగానికి మంత్రి కేటిఆర్ హాజరై ఎల్లమ్మతల్లి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ మేరకు ఎల్లమ్మ ఆలయంలో మంత్రి కేటిఆర్ తీర్థప్రసాదాలు స్వీకరించి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అంకారపు అనిత, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహజన్, జడ్పీటీసీ పూర్మాని మంజుల, ఎంపిపి పడగల మానస, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, ఎంపిటిసి కోడి అంతయ్య, ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి, వార్డు సభ్యులు, గౌడ సంఘం కులస్తులు, గ్రామస్తులు, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ భవనానికి భూమిపూజ చేసిన మంత్రి కేటీఆర్



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించబోయే గ్రామపంచాయతీ భవనానికి మంత్రి కేటిఆర్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా కేటిఆర్ మాట్లాడుతూ త్వరితగతిన నూతన హంగులతో గ్రామపంచాయతీ భవనాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అంకారపు అనిత, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహజన్, జడ్పీటీసీ పూర్మాని మంజుల, ఎంపీపీ పడగల మానస, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి, ఎంపీటీసీ కోడి అంతయ్య, వార్డు సభ్యులు, గ్రామస్తులు స్థానిక నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి


- జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.రవి సంబంధిత అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని,అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 29 ఫిర్యాదులు,వినతులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు బిఎస్ లత,మంద మకరంద్, ఆర్డీవోలు మాధురి, వినోద్‌కుమార్, ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు పాల్గొన్నారు.

## లీజుప్లాట్ల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్‌కు లీజుదారులతో కలిసి మున్సిపల్ వైస్ చేర్మన్ వినతి



**మంథని - ప్రభాతవార్త** మంథని మున్సిపల్ పరిధిలోని లీజు ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు మంథని మున్సిపల్ లీజు దారులతో కలిసి మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్ వినతిపత్రం అందించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో భాగంగా ఆయన జడ్పీచైర్మన్ పుట్ట మధు, మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ ఆదేశాల మేరకు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ ఆరెపల్లి కుమార్ మాట్లాడుతూ మంథని పట్టణంలో అనేక సంవత్సరాలుగా పంచాయితీ స్థలాల్లో లీజుకుతీసుకుని నివాసం ఉంటున్నారని మేజర్ గ్రామపంచాయతీ నుండి మున్సిపల్‌గా ఏర్పాటైన తరువాత లీజు ప్లాట్లు క్రమబద్ధీకరణ జరుగుతుందని ఆశించారని ఆయన అన్నారు. క్రమబద్ధీకరణ ఆలస్యమవుతందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. లీజు ప్లాట్లలో అత్యధికంగా నిరుపేదలే నివాసం ఉంటున్నారని అలాంటి వారికి శాశ్వతంగా నివాసస్థలాలను అందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్‌ను కోరారు. దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. లీజుదారుల వెంట కౌన్సిలర్ వికె రవి తదితరులు ఉన్నారు.

## కంటి వెలుగు కేంద్రాన్ని సందర్శించిన డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్

**పాలకుర్తి, ప్రభాతవార్త:** బసంతనగర్ వర్కర్స్ క్లబ్‌లో జరుగుతున్న కంటి వెలుగు కేంద్రాన్ని సోమవారం పెద్దపల్లి డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ కృపాబాయి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె కంటి వెలుగు శిబిరం నిర్వహణపై ఆరా తీశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, కంటి సమస్యలతో బాధ పడుతున్న పేదలకు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ప్రతీ రోజూ జిల్లా వ్యాప్తంగా 5వేల మందికి కంటి పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని బసంతనగర్‌తోపాటు పుట్నూర్‌లో కూడా ప్రస్తుతం ఈ శిబిరాలు జరుగుతున్నాయని ఆమె వివరించారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు సునీతతోపాటు కంటి వెలుగు నిర్వహకుడు డాక్టర్ సతీష్ రెడ్డి పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు నిధుల మంజూరుకై మంత్రికి వినతి



**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల మండల పరిధిలోని పలు గ్రామాలలో, మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులు చేపట్టడానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ మల్యాల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్ సోమవారం రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రవల్లి దయాకర్ రావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్‌లను హైదరాబాద్‌లో వేరువేరుగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాలలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు అంచనా వివరాలతో పాటు, ఎన్నో ఏళ్ళుగా ప్రజలు అవస్థలు పడుతున్న ఒర్రగడ్డను ఆధునీకరణకు పనులు చేపట్టేందుకు గాను అన్ని అంచనాలతో నివేదికలను సిద్ధం చేయడం జరిగిందని ఇందుకు తగిన నిధులను మంజూరు చేసి ప్రజా సమస్యలను తీర్చాలని కూడా సుదర్శన్ విజ్ఞప్తి చేశారు. కాగా సుదర్శన్ కోరిక మేరకు ఆయా పనుల నిర్వహణకు నిధుల మంజూరుకై సహకరిస్తామని మంత్రితో పాటు వినోద్ కుమార్ సానుకూలంగా స్పందించారు.